ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 30, మే 2024 16 పేజీలు






2వ పేజీలో...

## 'సింగరేణి'లో ఏసీబీ అధికారుల..

# దాడులు

కొత్తగూడెం, మే 29 – ప్రభాతవార్త:

- అధికారులు, కార్మిక సంఘాల నేతల పాత్ర ఉన్నట్లు అనుమానాలు
- గోప్యంగా కొనసాగుతున్న విచారణ
- 'మెడికల్ బోర్డు' గుట్టు రట్టు చేయనున్న అనిశా అధికారులు

మెడికల్ బోర్డులో అవినీతి అక్రమాలపై విచారిస్తున్న అధికారులు

## లంబాడా దంపతులకు హిందూ వివాహ నిబంధనలు



16వ పేజీలో...



మధ్యపేజీలో...

## తెగ తాగేశారు!

-ఎండల్లో ఊగేశారు
-మందుబాబుల కిక్కే కిక్కు
-మద్యం విక్రయాల జోరు
-మూడు నెలల్లోనే రూ.567 కోట్ల విక్రయాలు



## తూనికలు లేవు.. కొలతలు లేవు


అడ్రస్ లేని తూనికల కొలతల అధికారులు...!


తూకాల్లో మోసపోతున్న వినియోగదారులు

మధ్యపేజీలో...

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

2లో..






# 'సింగరేణి'లో ఏసీబీ అధికారుల దాడులు

కొత్తగూడెం, మే 29 – ప్రభాతవార్త: 'సిరుల వేణి సింగరేణి సంస్థ రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు అందించడంలో తనవంతు పాత్ర పోషిస్తోంది... ఎంతో కష్టపడి చెమటోడ్చి పనిచేసే కార్మికుడు అనారోగ్యానికి గురైతే ఆస్పత్రిలో మెడికల్ బోర్డుకు ధరఖాస్తు చేసుకొని ఇక తన వల్ల కాదు... తాను పనిచేయలేను... తన వారసుడికి ఉద్యోగం ఇవ్వండి అంటూ పెట్టుకున్న అర్జీ మేరకు వైద్యాధికారులు అన్ని రకాల పరీక్షలు చేసి నిజంగా అతను పనిచేయడానికి సమర్థుడు కాదని నిర్ధారించి తన వారసులకు ఉద్యోగం ఇచ్చేలా సర్టిఫికెట్ ఇస్తారు... దీంతో తాను ఆ పని నుంచి తప్పుకొని తన కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తాడు... ఇలా మెడికల్ బోర్డు ద్వారా జరుగుతుంది... కానీ ఇప్పుడు నిజంగా వ్యాధితో బాధపడే వారి కంటే అసలు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా పూర్తి ఆరోగ్యంగా ఉండే వారు తమ వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలనే ఆశతో అన్‌ఫిట్ అయ్యేందుకు లంచం ఇస్తున్నారు. మెడికల్ బోర్డు అధికారులు, సింగరేణి హెడ్డాఫీస్‌లోని అధికారులు, కార్మిక సంఘాల నాయకులు అందరూ కుమ్మక్కై కార్మికుల నుంచి ముక్కుపిండి మరీ లక్షల్లో వసూలు చేస్తున్నారు. దీంతో అర్హత కలిగిన ఉద్యోగులు మనోవేదన చెందుతున్నారు. వారంతా ఏకమై ఏసీబీ అధికారులకు ఫిరాయదు చేశారు. అదే విధంగా సింగరేణి సీఎండీకి కూడా ఫిర్యాదు చేయడంతో ఆయన ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా కొత్తగూడెం సింగరేణి హెడ్డాఫీస్‌లో ఏసీబీ, సీఐడీ అధికారుల విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది..."



మెడికల్ బోర్డులో మొత్తం 13 జబ్బులకు సంబంధించి మెడికల్ బోర్డులో అన్‌ఫిట్ చేస్తారు. సదరు ఉద్యోగి ఖచ్చితంగా జబ్బుతో బాధపడుతున్నాడా లేదా

దాదాపుగా లక్ష రూపాయల నుంచి ఇంకా పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు తెలుస్తోంది. సింగరేణి అధికారులతో పాటు, మెడికల్ బోర్డులో ఉన్న వైద్యులు, కార్మిక సంఘాల నేతల పాత్ర ఉన్నట్లుగా స్పష్టమవుతోంది. నిజంగా రోగాల బారిన పడి విధులు నిర్వహించలేని వారికి సైతం అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అనర్హులకు సర్టిఫికెట్లు ఇచ్చి కారుణ్య నియామకాలు జరిగినట్లు తెలుస్తోంది. ప్రధాన ఆస్పత్రి మెడికల్ బోర్డులో ఎంత మంది ఉన్నారు, ఎంత మందికి సర్టిఫికెట్లు జారీ చేశారు ఇలా అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏసీబీ, సీఐడీ అధికారులు అత్యంత గోప్యంగా జరుగుతోంది. కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియాల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ విచారణ కొనసాగుతోంది.

**– మెడికల్ బోర్డులో అవినీతి అక్రమాలపై విచారిస్తున్న అధికారులు**

సింగరేణి మెడికల్ బోర్డులో జరిగిన అవకతవకలపై సీఐడీ, ఏసీబీ అధికారులు విచారణ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. సింగరేణి వ్యాప్తంగా కొంత కాలంగా భారీగా అవకతవకలు జరిగి లక్షలాది రూపాయలు చేతులు మారాయనే నేపథ్యంలో ఈ అవకతవకలపై విచారణ జరిపేందుకు ఐటీవల బాధ్యతలు స్వీకరించిన సీఎండీ బలరాం రాష్ట్ర ఏసీబీ అడిషనల్ డీజీపీ సీవీ ఆనంద్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సింగరేణిలో మెడికల్ బోర్డులో జరుగుతున్న అవకతవకలపై గత రెండు నెలలుగా సింగరేణి వ్యాప్తంగా విచారణ చేస్తున్ననట్లు ప్రచారం సాగుతోంది. కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరులో ప్రధానంగా ఎక్కువగా ఫిర్యాదులు అందడంతో ఆయా ఏరియాల్లో ఈ విచారణ ముమ్మరం చేశారు. పారవీలు జరిగాయా.. అన్‌ఫిట్ అయిన వారికి ఉన్న వ్యాధులు ఎలాంటివి అనే అంశాలపై విచారణ చేస్తున్నారు. అవకతవకలు బయటపడితే తమ పరిస్థితి ఏమిటని పలువురు ఆందోళనకు గురవుతున్నట్లు కొందరు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. సీఐడీ అధికారులు పూర్తిసానతయిలో విచారణను కొనసాగిస్తే అనేక అవకతవకలు వెలుగులోకి వస్తాయని పలువురు ఉద్యోగులు చెప్తున్నారు. ఇప్పటికే అనిశా అధికారులు మూడు ఏరియాల్లో సంబంధిత అధికారులు, ఉద్యోగులను విచారిస్తున్నట్లు తెలుస్తోంది.



# పాఠశాలల పనులను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**పున: ప్రారంభం లోగా పనులన్నీ పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

ఖమ్మం, ప్రభాతవార్త: పాఠశాలలు పున:ప్రారంభం లోగా అమ్మ ఆదర్శ పాఠశాలలు పనులన్నీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ రఘునాథపాలెం మండలం వేపకుంట్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖమ్మంనగరం, రాపర్తినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బుర్హాన్‌పురం, విద్యానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఖమ్మం రూరల్ మండలం కొత్తూరు (వై), చిన్నతండలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల క్రింద మంజూరు నిధులు, చేపట్టిన పనులు పూర్తి చేసిన పనులు ఇంకనూ చేయాల్సిన పనులు పూర్తికి సమయం అడిగి తెలుసుకున్నారు. రన్నింగ్ వాటర్‌తో నూతన టాయిలెట్లు, టాయిలెట్ల మరమ్మత్తులు, పాఠశాల గదుల చిన్న చిన్న మరమ్మత్తులు త్రాగునీరు, విద్యుత్ పనులు తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు పెయింటింగ్ తదితర పనులు పూర్తి కావాలన్నారు. పాఠశాల ఆవరణలో ప్రవేశం దగ్గర వెలుతురు వుండేలా వీధి లైట్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులతో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసి వారికి ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన పనులు అప్పగించిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని ఉచిత విద్య పాఠ్యపుస్తకాలు, బోజనం,యూనిఫామ్‌లు అందిస్తున్నట్లు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. అంతకు ముందు కలెక్టర్ రఘునాథపాలెం మండలం వేపకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని సందర్శించి ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల యూనిఫామ్ తయారీ గురించి అడిగి తెలుసు కున్నారు. ఎన్ని పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ అప్పగించింది. ఎంత మేర పూర్తి చేసింది అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన యూనిఫామ్‌లను పరిశీలించారు. పాఠశాల పున:ప్రారంభం లోగా విద్యార్థులందరికి యూనిఫామ్ అందేలా చర్యలు వేగవంతం చేయాలనని కలెక్టర్ అన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

**-ఇద్దరు మావోయిస్టులు మృతి**

**-మృతుల్లో ఓ మహిళా మావోయిస్టు**

**-మృతురాలిపై 8 లక్షల రివార్డు**

**-దంతెవాడలో 10 మంది మావోలు లొంగుబాటు**

**-మరో మహిళా మావోయిస్టు అరెస్ట్**

చర్ల ప్రభాతవార్త: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో బుధవారం ఉదయం ఏడు గంటల సమయంలో బందెపార కొరంజెడ్ అటవి ప్రాంతంలో మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఓ మహిళా మావోయిస్టు ఉంది. ఆమె మనీలాగా పోలీసులు గుర్తించారు. ఆమెపై ఎనిమిది లక్షల రివార్డు ఉంది. ఘటనా స్థలంలో



భారీగా ఆయుధాలు పేలుడు పదార్థాలు సామాగ్రి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాగా దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ ఎదుట 10 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారు గతంలో పలు విధ్వంసకర సంఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. ఇంద్రావతి ఏరియా కమిటీ సభ్యులుగా పనిచేసినట్లు పోలీసులు తెలిపారు. మావోయిస్టు ఉద్యమంలో ఉండలేక ఛత్తీస్‌ఘడ్





ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆకర్షితులై లొంగిపోయినట్లు వారు తెలిపారని ఎస్పీ వెల్లడించారు. సుకుమా జిల్లా కేర్లపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిమెల్ అటవీ ప్రాంతంలో ఒక మహిళ మావోయిస్ట్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

# పత్తి సాగుకు నల్లరేగడి మధ్యస్థ భూములు

**జూలై 20లోగా పత్తిని విత్తుకోవాలి**

**జిల్లా వ్యవసాయాధికారిణి విజయనిర్మల**

రఘునాథపాలెం,మే 29, ప్రభాతవార్త: తెలంగాణ సీడ్ పోర్టల్ కూపన్ల పద్దతిలో విత్తన పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయాధికారిణి ముద్దపాటి విజయనిర్మల తెలిపారు. బుధవారం రఘునాథపాలెం సొసైటి కార్యాలయంలో విత్తనాల అమ్మకాలపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని సహకార సంఘాల్లో పచ్చిరొట్ట పైర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని అదనపు పచ్చిరొట్ట విత్తనాలను హైదాబాద్ డైరెక్టర్లకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. విత్తన సరఫరా విత్తన నమూనాలను సేకరించి అట్టి ఫలితాలను మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 6052 క్వింటాలు జీలుగు,3020 జనుము, 1380 పిల్లిపెసర విత్తనాల వరకు ప్రభుత్వం నుంచి అనుమతి రావాల్సి ఉందన్నారు. పత్తి సాగుకు నల్లరేగడి మధ్యస్థ భూములు అనుకూలమని ఎర్ర చెలక నేలలు కనీసం 60మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైన తర్వాత నల్లరేగడి నేలలో 60మిల్లిమీటర్ల నుంచి 70 మీటర్ల వర్షపాతం కురిసిన తర్వాత పత్తిని విత్తుకుని యెడల భూమిలో వేటు తగ్గి మొలకశాతం బాగుంటుందన్నారు. ఖమ్మం జిల్లాలో జూలై 20లోపు పత్తిని విత్తుకోవాలని గత ఏడాది కన్నా ఈ ఏడాది 2018 34 ఎకరాలు సాగయ్యే అవకాశం ఉందని అంచానా వేశామన్నారు. ఇప్పటి వరకు 449347 ప్యాకెట్ల పత్తి విత్తనం జిల్లాలో సిద్ధంగా ఉన్నాయన్నారు. పత్తి సాగు చేయు రైతులు వ్యవసాయ శాఖ తరుపున బిజి11 రకమైన విత్తనం నాటిన యెడల ఒకేరకమైన దిగుబడి వస్తుందని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ సమావేశంలో సొసైటి అధ్యక్షులు తాత రఘురాం, సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, ఉద్యానవనశాఖ అధికారి మీనాక్షి, వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కర్‌రావు, సీఇవో మద్దినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విరమణ ఉద్యోగానికే కానీ.. ఉద్యోగికి కాదు

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం,ప్రభాతవార్త : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరి అని కానీ తాను చేస్తున్న ఉద్యోగానికే కానీ జీవితానికి కాదని, ప్రతి ఒక్క ఉద్యోగి ఉద్యోగంలో చేరినప్పుడే రిటైర్మెంట్ అనేది తప్పదని ఉద్యోగం చేసినన్ని రోజులు తన విధులు సక్రమంగా నిర్వహించి ప్రజల చేత, అధికారుల మన్ననలు పొందినప్పుడే తాను చేసిన ఉద్యోగానికి సార్ధకత లభిస్తుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో మే 31న ఉద్యోగ పదవి విరమణ పొందుతున్న జీసీసీ డీఎం విజయ్‌కుమార్ సన్మానోత్సవ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తన శేష జీవితాన్ని తన కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలని అభిలాషించారు. అనంతరం



ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ తానాజీ, ఏడీ అగ్రికల్చర్ భాస్కరన్, ఏపీవో పవర్ మునీర్‌పాషా, ఎస్‌డీసీ అశోక్, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవో నరసింహారావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, జీసీసీ మేనేజర్‌లు, ఐటిడిఏలోని వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో తగ్గిన ఎమ్మెల్సీ పోలింగ్

## పోలింగ్ చేసుకోవడంలో విఫలమైన పార్టీలు -నిధుల పంపకాల్లో తేడాలే కారణం



**సత్తుపల్లి, మే 29, ప్రభాతవార్త:** సత్తుపల్లి నియోజకవర్గంలో ఎప్పుడూ ఏ ఎన్నికలు జరిగినా పోలింగ్ శాతం అ ధికంగా ఉండేది. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సైతం నియోజకవర్గంలో 70 నుండి 80 శాతం ఓటింగ్ నమోదయ్యేది. జరిగిన ఎన్నికల్లో సైతం ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఎవరికి వారు ప్రతిష్ఠాత్మకంగా ఓట్లు ఎక్కువ పోలయ్యే విధంగా కృషి సఫలీకృతమయ్యారు. కానీ 27న జరిగిన ఖమ్మం,వరంగల్, నల్గొండ శాసన మండలి పట్ట భద్రుల ఉప ఎన్నికల్లో మాత్రం విద్యా వంతులైన పట్ట భద్రుల ఓటర్లచే ఎక్కువ ఓట్లు పోల్ చేయించక ప్రధాన పార్టీలు చతికల పడ్డాయని ఆ పార్టీలపై విమర్శలు వస్తున్నాయి. గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే దారుణంగా ఓటింగ్ జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా కేవలం 68 శాతం పోలింగ్ నమోదైందంటే ఈ ఎన్నిక పట్ల పట్ట భద్రులైన ఓటర్లు ఆసక్తి కనబరచలేదని తెలుస్తుంది. ముఖ్యంగా వీరందరినీ ఎక్కువ సంఖ్యలో ఓటింగ్ చేయించడానికి పోలింగ్ కేంద్రాలకు ఓటర్లను ప్రధాన రాజకీయ చేర్చడంలో పార్టీలు విఫలమయ్యారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఎన్నికలు పోలింగ్ కేంద్రాలను కేవలం మండల కేంద్రాల్లో మాత్రమే ఏర్పాటు చేసి, డివిజన్‌లో 6 మండల కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. గ్రామాల్లోని పట్ట భద్రులైన ఓటర్లను మండల కేంద్రాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలకు రప్పించడంలో రాజకీయ పార్టీల వారు ఈ సారి పెద్దగా ఆసక్తి కనబరచలేదని ఈ ఓటింగ్ సరళిని బట్టి అర్థమవుతుందని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**40-60 శాతం పంపకాలే కారణం :**

ప్రతి సారి జరిగిన ఎన్నికల్లో ఓటర్లకు డబ్బు, మద్యం ఎర చూపడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సారి ఎ మ్మెల్సీ ఎన్నికల్లో చివరి రోజు వరకు ప్రధాన రాజకీయ పార్టీల వారు ఓటుకు 1000 నుండి రూ. 2000 వేల వరకు ఓటరుకు ఫోన్ నెంబర్ ద్వారా ఫోన్‌పే చేస్తారని ముందుగా విపరీతంగా ప్రచారం జరిగింది. ఈ ప్రచారం ప్రకారం ఓటర్లు సైతం పోలింగ్ రేపు అనేంత వరకు ఎదురు చూసినా ప్రధాన పార్టీల నుండి నిధులు రాకపోయేసరికి ఓటర్లు సైతం నిరసన నెలకొని చాలా మంది మారు మూల గ్రామాల నుండే కాకుండా, ప్రధాన కేంద్రాల్లోని ఓటర్లు కూడా పోలింగ్‌కు ఆసక్తి చూ ప లేదని పలువురు విశ్లేషకుల నుండి వాదనలు వినిపిస్తున్నాయి. గతంలో జరిగిన ఎన్నికల్లో ప్రధాన పార్టీల వారు బేధాభిప్రాయం లేకుండా ఓటర్లందరికీ 90 నుండి 100 శాతం వరకు నిధులు పంపకాలు జరిపేవారు. అదే విధంగా 27న జరిగిన ఎమ్మెల్సీ పోలింగ్ రోజు ఉదయమే రెండు ప్రధాన పార్టీల వారు మాత్రం ఒక పార్టీ వారు 40 శాతం మందికి ఓటుకు రూ. 500 ఇవ్వమని, మరో పార్టీ వారు 60 శాతం మందికి రూ. 500 చొప్పున ఇవ్వమని అట్టి నిధులు పార్టీ అనుచరులకు ఇచ్చి చేతులు దులుపుకున్నారు.ఈ రేషియోలో ఓటర్లకు ఇవ్వమని పార్టీల అధిష్ఠానం చెప్పడంతో స్థానిక నేతలు కొందరికి తలనొప్పిగా తయారై వచ్చిన వారికి ఇచ్చి వారు మమ అనిపించుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ రీతిలో ఓట్లకు వెలకట్టి అతి తక్కువ శాతం వారికి ఇవ్వడం వల్ల ఈ పోలింగ్ శాతం ఇంత దారుణంగా పడిపోయిందని విశ్లేషకుల నుండి వాదనలు వినిపిస్తున్నాయి. ఇలా తక్కువ శాతం నగదు పంపకాలు మరలా రాజకీయ మధ్య దళారులకు పండుగలా కలిసి వచ్చినట్లయింది.

# జిల్లా ఎక్సైజ్ అధికారుల మెరుపుదాడులు

## నాటుసారా, తయారీ స్థావరం ధ్వంసం

## దాడుల్లో 4,200ల లీటర్ల పానకం ధ్వంసం చేసిన అధికారులు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్.జానయ్య ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.కరమ్‌చంద్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల్లో నాటుసారా తయారీ స్థావరాలపై బుధవారం దాడులు నిర్వహించారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకనాపల్లి, సుజ్ఞానపురం, చింతగుప్ప గ్రామాల పరిసర ప్రాంతాల్లో గుడుంబా తయారీ చేస్తున్న స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 4,200ల లీటర్ల పానకం ధ్వంసం చేశారు. గుడుంబా తయారీ, విక్రయదారులపై ఉక్కుపాదం మోపేందుకు ఈ దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. చట్టవిరుద్ధంగా గుడుంబా తయారీ చేసినా, విక్రయాలు జరిపినా కఠిన చర్యలు చేపడతామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. ఈ దాడుల్లో భద్రాచలం ఎక్సైజ్ సీఐ ఎస్కె రహిమున్నీసాబేగం, ఖమ్మం ఎన్‌ఫోర్‌మెంట్ సీఐ శ్రీనివాస్, డీటీఎఫ్ కొత్తగూడెం ఎస్సై కె.గౌతమ్, మణుగూరు ఎస్సై ఎం.కిషోర్‌బాబు, పలువురు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలతో జాగ్రత్త



**కారేపల్లి, మే 29,, ప్రభాతవార్త :** మండల ప్రజలు మండుతున్న ఎండలతో జాగ్రత్తగా ఉండాలని మండల ఆయుర్వేద వైద్యురాలు జి. తన్మయి సూచించారు. మండల కేంద్రంలోని ఆయుర్వేద వైద్యశాలలో బుధవారం ఆమె మాట్లాడుతూ రోహిణి కార్తె ప్రారంభమైనందున ఎండలు విపరీతంగా ఉంటాయని, ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు మాత్రమే తక్కువ ఎండ ఉంటుందని తెలిపారు. వేసవికాలం చివరి కార్తె కావడంతో ఈ ఎండలు చాలా ప్రమాదకరంగా ఉంటాయని తెలిపారు. సాధారణంగా ఉదయం ఎనిమిది గంటల తర్వాత ప్రయాణాలు చేయకపోవడం మంచిదని అన్నారు. ఒకవేళ తప్పనిసరి ప్రయాణాలు చేయావలసి వస్తే, నెత్తికి రుమాలు, చలువ కళ్ళజోడు, గొడుగు లాంటివి ఉపయోగించాలన్నారు. వీలుంటే వదులుగా ఉండే తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని, డీహైడ్రేషన్ బారిన పడకుండా కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి పానీయాలు సేవించాలని, రోజుకు కనీసం ఐదు లీటర్ల మంచి నీరు తాగాలని సూచించారు. విపరీతమైన ఉష్ణోగ్రత, జ్వరం లాంటివి వడదెబ్బ లక్షణాలని, వడదెబ్బ తగిలిన వారిని ఫ్యాన్ కింద చల్లని ప్రదేశంలో ఉంచి, తడిబట్టతో ఒళ్లంతా తుడవాలని అన్నారు. ఇంత చేసినా ఒకవేళ ఆ వ్యక్తిలో చలనం లేకపోతే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు.

# నేరాలు-దారుణాలు

## వడదెబ్బతో రజబలి మృతి



**ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త29:** రోజువారి కూలికి వెలుతున్న రజబెల్లి (55) వడదెబ్బకు గురై మృతి చెందినట్లు ఇఫ్టు రాష్ట్ర నాయకుడు యాకుబ్‌షావలీ తెలిపారు.బుధవారం రోజువారి లాగానే కూలికి వెళ్లిన రజబెల్లి ఎండ తీవ్రతకు అస్వస్థకు గురై మృతి చెందారన్నారు.ఈ కూలీ పనికి ముందు డీబ్లాక్ వద్ద కాటా వద్ద 30 సంవత్స రాలుపనిచేశారన్నారు.అయితే ఇటీవల ఈ ప్రాంతాని కోల్‌రాకపోవటంతో ఇక్కడ కూలీలు చాల మంది ఇతర ప్రాంతాలకు పనుల ముందు వలసలు పోయ్యారన్నారు.కుటుంబాన్ని వదలి మృతుడు రజబెల్లి వలస పోలేక ఇక్కడ అడ్డ వద్దకు వెళ్ళి కూలీకు వెళుతున్నడన్నారు.దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు.ప్రభుత్వమే ఈ కుటుంబాన్ని అన్ని విదాల ఆదుకోవాలన్నారు.

## మిత్రుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత



**తల్లాడ, మే 29, ప్రభాతవార్త:** తమతో పాటు చదువుకున్న మిత్రుడు మృతిచెందడంతో అతని కుటుంబానికి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేసి అండగా నిలవాలనే దృక్పధంతో ముందుకు వచ్చారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తల్లాడకు చెందిన 1988-89 సంవత్సరపు 10వ తరగతి విద్యార్థులు. ఇటీవల మరణించిన దగ్గుల జితేందర్‌రెడ్డి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ద్వారా సేకరించిన రూ. 40 వేల మొత్తాన్ని నగదు రూపంలో బుధవారం తల్లాడలో మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ముందుగా మృతుని చిత్రపటానికి పూర్వ విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మొక్క రాంబాబు, దగ్గుల కరుణాకర్‌రెడ్డి, గుడిపల్లి నారాయణ, పోలూరి నాగేశ్వరరావు, కళ్యాణపు సంపత్‌కుమార్, నంబూరి శ్రీనివాసరావు, వరపర్ల రాంబాబు, బందారు జనార్ధన్‌రావు, నల్లగొండ శ్రీనివాసరావు, కోపెల్లి అప్పారావు, షేక్ జానీపాషా, పాలవెల్లి నాగయ్య, డిఎస్.రెడ్డి, కొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కే పట్టభద్రుల పట్టం

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగండ్ల జగన్



**కారేపల్లి, మే 29, ప్రభాతవార్త :** ఈనెల 27న జరిగిన నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టభద్రులు కాంగ్రెస్ కే పట్టం కట్టారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగండ్ల జగన్ అన్నారు. కారేపల్లి మండలం సీతారాంపురం లో బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయి, కాంగ్రెస్ కు పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేస్తున్నారని, అందుకే ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారన్నారు. కేసిఆర్ ను ఎదిరించి జైలుకు కూడా వెళ్లి వచ్చిన తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ తరుపున పోటీ చేయడంతో పట్టభద్రులు తమ సమస్యలు తీర్చుతాడని మల్లన్న కే ఓటు వేశారని, అందుకే మల్లన్న గెలుపు ఖాయం అన్నారు. మల్లన్న కు ఓటు వేసి గెలిపించడానికి కారణమైన పట్టభద్రులకు, ఆయన విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులకు జగన్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# సమాచారం మాకు .. బహుమతి మీకు ..

**నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ దళ సభ్యుల పోటోలు కలిగిన పోస్టర్లు ఏర్పాటు**

**దుమ్ముగూడెం మండలంలో పలు ప్రాంతాల్లో పోస్టర్‌లు పెట్టిన పోలీసులు**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** నిషేధిత సీపీఐ(మావోయిస్టు) పార్టీ దళసభ్యుల సమాచారం మాకు ఇస్తే బహుమతి మీకు ఇస్తామని, దుమ్ముగూడెం పోలీసులు బుధవారం మండలంలోని పలు ప్రాంతాల్లో నిషేధిత మావోయిస్టు సభ్యుల ఫోటోలు కలిగిన పలు బోర్డులను పెట్టారు. భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో ఈ బోర్డులను పలు ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీల అభివృద్ధి అడ్డుకట్ట వేస్తున్న మావోయిస్టులు అంటూ పలు ఫోటోలను వాల్‌పోస్టర్‌లో ముద్రించి బోర్డులకు అతికించారు. సమాచారం అందించిన వారికి బహుమతులు అందజేస్తామని పలువురు నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీ దళసభ్యుల సమాచారం అందించాలని కోరుతూ బోర్డులను ఏర్పాటు చేశారు. సమాచారం అందించిన వారికి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆ బోర్డుల్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ పరితోష్ పంకజ్, దుమ్ముగూడెం ఎస్సై గణేష్, పలువురు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# విద్యారంగం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలి

**ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యుడు రామాచారి**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రోగ్రాం టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్‌గా ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భద్రాచలంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా అధ్యక్షుడు బుటారి రాజు పతకాన్ని ఆవిష్కరించగా టీపీటీఎఫ్ అధికార మాసపత్రిక ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యుడు మునిగడప రామాచారి పాల్గొని మాట్లాడుతూ .. కార్పొరేట్, ప్రైవేటు శక్తుల నుంచి విద్యారంగాన్ని విముక్తి చేసి విద్యారంగం మొత్తం ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచి ఉమ్మడి పాఠశాల వ్యవస్థను అమలు చేయాలని కోరారు. ప్రస్తుతం విద్యారంగంలోను, పాలకులలోను, అధికారంలోను అనేక మార్పులు వచ్చాయని, ఈ మార్పులు అభివృద్ధి నిరోధకంగా ఉన్నాయని పోరాటాలకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, ప్రకాష్‌రావు, నాగభూషణం, లక్ష్మి, మల్లయ్య, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ల శివరావు ఆశయాలను సాధిద్దాం

**-సీపీయం ఆధ్వర్యంలో గుడ్ల శివరావు 12వ వర్ధంతి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** సీపీయం పార్టీలో పనిచేస్తూ మండలంలోని ఎంతోమంది పేద ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీలో ఉండి ఉద్యమాలు చేపట్టిన మహానాయకుడు గుడ్ల శివరావు అని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సరియం కోటేశ్వరరావు అన్నారు. సీపీయం పార్టీ నాయకుడు గుడ్ల శివరావు 12వ వర్ధంతి లక్ష్మీనగరం గ్రామంలోని దివంగత శివరాం స్థూపం వద్ద సీపీయం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీయం పార్టీ నాయకులు యలమంచి సీతారామయ్య అడుగు జాడల్లో ఆయన అనుచరుడిగా గుడ్ల శివరావు అనేక ప్రాంతాలలో పర్యటించి అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, దుమ్ముగూడెం మండలం త్రాగు, సాగు నీరు, విద్య, వైద్యం, విద్యుత్, భూమి పోరాటాలు, పోడు భూముల పోరాటాలు, అనేక ప్రజా సమస్యల కోసం ఉద్యమాల్లో పాల్గొన్నారని గుడ్ల శివరావు



ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ నాయకులు సరియం రాజమ్మ, గుడ్ల రామ్మోహన్‌రెడ్డి, గుడ్ల సాయిరెడ్డి, ఎం.డి.భేగ్, సీపీయం సానుభూతిపరులు వీరేందర్‌రెడ్డి, తాతారావు, పంపన శివరావు, లింగి గురుమూర్తి, శివకాంతరెడ్డి, నర్సింహారావు, అశోక్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య మృతిపై సిట్టింగ్ జడ్జీచే విచారణ జరిపించాలి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాచలం మారుతీ నర్సింగ్ కళాశాలలో అనుమానస్పదంగా మృతిచెందిన కారుణ్య మరణం పట్ల సిట్టింగ్ జడ్జీచే విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్, జిల్లా కార్యదర్శి కంపాటి పృథ్వీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా, మహజన సోషలిస్టు పార్టీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు లత డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో బుధవారం సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ కార్యాలయంలో పీడీఎస్‌యూ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి శివ ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. గడిచిన పదేండ్లలో దళిత ఆదివాసీ కుటుంబాలకు చెందిన విద్యార్థినిలు లైగింక వేదింపులు, అత్యాచారాలకు గురై ఆత్మాహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. గతంలో జరిగిన మరణాల పట్ల కళాశాల సిబ్బంది, యాజమాన్య పాత్ర పట్ల సమగ్ర విచారణ జరగకపోవడంతో ఇటువంటి నిర్లక్ష్యాల వలన నేడు విద్యార్థిని కారుణ్య మృతికి బలమైన కారణాలు అయ్యాయని వారు ఆరోపించారు. కారుణ్య మృతిని తప్పుదోవపట్టించేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. విద్యాసంఘాలు, దళిత సంఘాలు చేసే న్యాయ పోరాటానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ నాయకులు శివాజీ, ఏజెన్సీ దళిత శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్, అనుసూచిత్ జాతి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను, కొంచర్ల కుమారి, గద్దల కృష్ణవేణి, ఎస్కే సల్మ, కొమ్మగిరి వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి -వ్యకాస



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** బూర్గంపహాడ్ మండల పరిధిలో కృష్ణసాగర్ ఎస్సీ కాలనీకు చెందిన ఉపాధి కార్మికులు చెరువులో ఉపాధి పని చేస్తున్న సందర్భంగా బూర్గంపహాడ్ వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఉపాధి కార్మికులకు రూ.12వేలు ఇవ్వాలని, స్థలం లేని వారికి రూ.5లక్షలు, స్థలమిచ్చి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టించాలని, స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు ఇవ్వాలని, మహిళలకు రూ.2500 నెలకు ఇవ్వాలని, పించన్లు రూ.4వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిమ్మిడి ఉమా, కాకర్ల పాగిరియ్య, మోత్కూరు దాసు, ఎల్జీల కల, బెజ్జం రాణి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కోయనర్సాపురం గ్రామ ప్రజలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రెండు కుటుంబాలకు బుధవారం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన మడకం జ్యోతి, అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన సోడి వీరయ్య కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.4వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని గ్రామప్రజలు అందించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాల్సిందిగా ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారికి చేయూత ఇచ్చేందుకు 9014523792 నెంబర్‌ను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి



**ఎడ్యుకేషన్ కేయూ, మే 29 ప్రభాతవార్త :** కేయూలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం కేయూలోని సెనెట్‌లో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణకు కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నుంచి వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా విశ్వ విద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులనందరిని రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళా అధ్యాపకులకు ప్రత్యేక ఐదు లీవ్స్ ఇవ్వాలని, పీహెచ్‌డీ గైడ్‌షిప్ ఇవ్వాలని, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న కన్సల్టెడ్ పేగా పనిచేస్తున్న వారిని కాంట్రాక్టు అధ్యాపకులుగా మార్చాలని, రిటైర్మెంట్ బెనిఫిట్, రిస్క్ బెనిఫిట్ 20లక్షలు ఇవ్వాలని, సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలని, కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసును రటిఫికేసన్ చేయాలని వినతి అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.మధుశ్రీ, డా.భాగ్యలక్ష్మీ, డా.కవిత, డా.రాధిక, డా.చీకటి శ్రీనివాస్, డా.మధుకర్, డా.టి.నాగయ్య పాల్గొన్నారు.

# సమస్యలపై కేయూ ఇన్‌చార్జివీసీకి బోధనేతర ఉద్యోగ సంఘాల వినతి

**ఎడ్యుకేషన్ కేయూ, మే 29 ప్రభాతవార్త :** కేయూ బోధనేతర ఉద్యోగ సంఘాలు పలు సమస్యలను ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణకు సమర్పించారు. బుధవారం పరిపాలన భవనం సెనెట్‌హాల్‌లో ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఉద్యోగులతో ముఖాముఖి చర్చల్లో పలు సమస్యలపై స్పందించి పదోన్నతులు వెంటనే ఇవ్వాలని రిజిస్ట్రార్‌కు సూచించారు. 2013నియామకం అయిన ఉద్యోగుల పీఆర్‌సీ చెల్లించే విధంగా చరయలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. పలు సమస్యలపై ఉద్యోగ సంఘాల నాయకులు వల్లాల తిరుపతి, ప్రభాకర్, అబ్దుల్ షుకూర్, కోర్నెల్, అంకిష్ వేణు, రామనాథం, మల్లికాంబ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి



*మధిరరూరల్, మే 29, ప్రభాతవార్త:*

ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి తేలప్రోలు రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు గత సంవత్సరం చేసిన పనులకు ఇప్పటివరకు డబ్బులు రాకపోవడం శోచనీయమన్నారు. పెండింగ్ ఉన్న ఉపాధి కూలీల డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తీవ్రమైన ఎండలో పనిచేస్తున్నా కూలీ గిట్టుబాటుకావడం లేదని, సమయం అధికంగా చేయాలని అధికారులు వేధిస్తున్నారని, ఫోటోలు తీయాలని నిబంధనలు పెట్టడం వల్ల ఎండలో పనిచేస్తున్న కూలీలకు వడదెబ్బ తగిలి అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, సీఐటీయూ జిల్లా నాయకులు పడకంటి మురళీ, తేజావత్ నాగేశ్వరరావు, భూక్యా నాగేశ్వరరావు, సత్యనారాయణ, శివకృష్ణ, నాగమణి, సునీత పాల్గొన్నారు.

## కలకోటలో జీలుగు విత్తనాలు పపిణీ

*బోనకల్, మే 29, ప్రభాతవార్త*



మండల పరిధిలోని కలకోట గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో పచ్చిరొట్ట విత్తనాలు (జీలుగు) బుధవారం పంపిణీ చేశారు. వాటి సాగు వలన పొందే ప్రయోజనాలను వ్యవసాయ విస్తరణ అధికారి నాగినేని నాగసాయి రైతులకు తెలిపారు. సాధారణంగా హరిత మొక్కలను పంట లేనపుడు లేదా రెండఉ పంటల వ్యవధిలో తక్కువ కాలంలో ఎక్కువ పచ్చిరొట్ట ఇచ్చే మొక్కలను పెంచి నేలలో కలియదున్నడం ద్వారా నేలక పోషకాలు అందించ వచ్చున్నారు. హరిత మొక్కల సాగు ద్వారా నేల భౌతిక స్థితి మెరుగుపడి నేల గుల్లగా మారి నీరు ఇంకే గుణం పెరుగుతుందన్నారు. నేలలో అందుబాటులో లేని పోషకాలను కూడా ప్రధాన పంటలకు లభ్య రూపంలోకి తీసుకు వస్తాయని తెలిపారు. కలుపు మొక్కల పెరుగుదలను నిరోధిస్తాయని, చౌడు భూముల పునరుద్దరణ జరిగి నేలలు తటస్థ స్థితికి చేరుకుంటాయని తెలిపారు. హరిత మొక్కల సాగు ద్వారా నేలకు సేంద్రీయ పదార్ధానిన చేకూర్చడం వలన సూక్ష్మ జీవుల ద్వారా జరిగే రసాయనిక చర్యల వలన నేల సారం మరియు నేల ఉత్పాదకను పెంపొందించ వచ్చుని వివరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి వనమా మల్లిఖార్జున్, సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మండలంలో వ్యవసాయ అధికారుల తనిఖీలు



*సుజాతనగర్, మే 29 - ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని విత్తన డీలర్ల షాపులను బుధవారం అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఎస్సై జుబేదా బేగం, మండల వ్యవసాయ అధికారి నర్మదలు రిజిస్టర్లను తినఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఘనంగా శ్రీ బీరప్ప కామరాతి పట్నాలు




*జూలపల్లి,ప్రభాతవార్త :*

జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున శ్రీ బీరప్ప కామరాతి,అక్క మహంకాళి పట్నాల మహోత్సవం సందర్భంగా ఆలయంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో,పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే విజయరమణరావుని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

### - విత్తన షాపుల్లో తనిఖీలు చేసిన అధికారులు



*లక్ష్మీదేవిపల్లి, మే 29 - ప్రభాతవార్త:*

విత్తన డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని లక్ష్మీదేవిపల్లి వ్యవసాయ అధికారి రాకేష్, ఎస్సై రమణారెడ్డిలు హెచ్చరించారు. మండలంలో అగ్రికల్చర్, పోలీస్‌శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విత్తన డీలర్ల షాపుల్లో బుధవారం తనిఖీలు నిర్వహించారు. డీలర్లు విధిగా అన్ని ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన విత్తనాలనుమాత్రమే రైతులకు విక్రయించాలని సూచించారు. తప్పనిసరిగా బిల్లుతోనే విక్రయించాలని అన్నారు. విత్తనాలు కొన్న ప్రతీ రైతు యొక్క వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా ఆధీకృత డీలర్లు నకిలీ, నాణ్యతలేని విత్తనాలు అమ్మినా, ఎక్కువ ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## భూసారంతోనే మేలైన పంటల సాగు

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

భూసారంతోనే మేలైన పంటల సాగు అవుతుందని ఎరిస్ ఆగ్రో ప్రతినిధులు తెలిపారు. తంగళ్ళపల్లి మండలంలోని జిల్లేళ్ల గ్రామంలో ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ఆధారంగానే రైతులు పంటలకు ఎరువులను వాడాలని, సూక్ష్మ పోషకాలు సరైన పద్ధతిలో సరైన సమయంలో సరైన మోతాదులో వాడాలని ఎరిస్ ఆగ్రో డెవలప్‌మెంట్ ఆఫీసర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, సీనియర్ ఆఫీసర్ టి.శ్రీనివాస్, రాజిరెడ్డి, అనిల్, ప్రతాప్ రెడ్డి తదితరులున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ


## అగ్నిప్రమాదంలో సుబాబుల్ పంట దగ్ధం



*మధిరరూరల్, మే 29, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని దెందుకూరు-ఖమ్మంపాడు గ్రామాల మధ్య లిఫ్ట్ ఇరిగేషన్ సమీపంలో బుధవారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో సుబాబుల్ పంట దగ్ధమైంది. మహదేవపురం గ్రామానికి చెందిన పలువురు రైతులు తమ పొలాల్లో చెత్తకు నిప్పుపెట్టగా పెద్ద ఎత్తున నిప్పురవ్వలు లేచి దెందుకూరు గ్రామానికి చెందిన రైతులు సత్యం, పిచ్చయ్య, సంగయ్య సుబాబుల్ పొలాలకు అలాగే ఖమ్మంపాడు గ్రామానికి చెందిన దొండపాటి సత్యనారాయణకు సుబాబుల్ పొలాలకు వ్యాపించాయి. ఫైరింజన్ సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకున్నారు. సుమారు రూ.ఆరులక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు.

## డ్రెయినేజీ సమస్యకు పరిష్కారం



*మధిరరూరల్, మే 29, ప్రభాతవార్త:*

మధిర పట్టణంలోని 11వవార్డులో డ్రెయినేజీ అధ్వానంగా తయారైందని స్థానికులు ఆవార్డు కౌన్సిలర్ గద్దల మాధురికి ఫిర్యాదు చేశారు. దీంతో మాధురి బుధవారం మునిసిపల్ కమిషనర్‌కు విన్నవించగా పారిశుధ్య సిబ్బంది డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. డ్రెయినేజీలో చెత్తచెదారం తొలగింపు పనులను కౌన్సిలర్ మాధురి దగ్గరుండి పర్యవేక్షించారు. దీంతో స్థానికులు కౌన్సిలర్ మాధురికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర దుబాసీ ఏసు, రెడపంగి ఏసు పాల్గొన్నారు.

## పచ్చిరొట్టతోనే భూసారం పెరుగుతుంది

*ఎర్రుపాలెం, మే 29, ప్రభాతవార్త:*



పచ్చిరొట్టతోనే భూసారం పెరుగుతుందని మండల వ్యవసాయశాఖ అధికారి విజయభాస్కర్‌రెడ్డి రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని రాజుపాలెం, అయ్యవారిగూడెం, తక్కెళ్లపాడు, మొలుగుమాడు, పెద్దగోపవరం సహకార సంఘాల పరిధిలోని రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు జీరాక్స్‌ని ఆయా గ్రామాల పరిధిలోని రైతువేదిక నందు ఏఈవోలకు అందజేసి కూపన్ తీసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని సహకార సంఘాల్లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవోలు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# గ్రూప్1 ప్రిలిమ్స్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:
గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ రోహిత్‌రాజ్, ఎగ్జామ్ రీజినల్ కోఆర్డినేటర్ జగన్‌మోహన్‌రాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షను జూన్9న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షకు జిల్లావ్యాప్తంగా 8875మంది అభ్యర్థులకు 21పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షకు ఉదయం 9గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, 10 గంటల తరువాత ప్రధాన



గేట్లను మూసివేయాలన్నారు. గందరగోళానికి తావులేకుండా ఒకే గేట్‌ను అభ్యర్థులను కేంద్రాల్లోకి పంపించాలన్నారు. అభ్యర్థులు క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు, నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులకు బయోమెట్రిక్ వెరిఫికేషన్‌ను నిర్వహించాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షాకేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్‌షీట్లను పోలీస్ హెడ్‌క్వార్టర్స్ లో భద్రత నడుమ ఉంచాలన్నారు. పరీక్షా సమయానికి కేంద్రాలకు తరలించాలన్నారు. పరీక్షలకు సంబంధించి కాపీయింగ్, పేపర్ లీకేజీలు లేకుండా పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. పరీక్షా సమయం ముగిసేవరకు రీజినల్ కోఆర్డినేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ప్రాంతాలు, ప్రహరీల వద్ద నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో రవీంద్రనాథ్, డీఎస్పీ రహమాన్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ తిరుమలచారి, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, రూట్ అధికారులు, నిర్వహణాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:
వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో వర్షాకాలంలో వచ్చే వ్యాధులు పొటించాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహనను కల్పించాలన్నారు. దోమలు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా కేసుల నివారణకు ఇంటింటి సర్వేలను నిర్వహించాలని, కేసులను గుర్తిస్తే స్థానిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి సరైన వైద్యాన్ని అందించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని కాలువల్లో పూడికలు తీయించాలని మున్సిపల్ కమిషనర్లకు, అన్ని గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని పంచాయతీ జిల్లా అధికారికి సూచించారు. ఐటీడీఏ ప్రతీక్‌జైన్ మాట్లాడుతు డెంగ్యూ మరణాలు సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక



దృష్టికి ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శిరీష, డాక్టర్లు రవిబాబు, రాధామోహన్, రాకేశ్‌కుమార్, స్పందన తదితరులు పాల్గొన్నారు.

**- వైద్యసేవలకు రిజిస్ట్రేషన్స్ తప్పనిసరిః కలెక్టర్**

జిల్లాలో వైద్యసేవలను అందిస్తున్న ఆస్పత్రులు, వ్యాధి నిర్ధారణ (డయాగ్నోస్టిక్) కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలోని యునాని, ఆయుర్వేదిక్, హోమియో, సిద్ధ వైద్యాన్ని అందిస్తున్న ఆస్పత్రులు, రోగనిర్ధారణ కేంద్రాలు, ఫిజియోథెరపి సెంటర్లు, ఇతర వైద్యసేవలను అందిస్తున్న కేంద్రాలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్‌ను కలిగి ఉండాలన్నారు. లేకపోతే చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు. ఆస్పత్రులు రోగులకు సంబంధించిన కేసు షీట్స్ ను నిర్వహించాలన్నారు. మూడునెలలకు ఒకసారి నమోదైన వ్యాధుల పట్టికను జిల్లా వైద్యాధికారికి సమర్పించాలన్నారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్స్ లో లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే కఠినచర్యలుంటాయన్నారు. జిల్లా టాస్క్‌ఫోర్సు కమిటీని ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. జిల్లాలోని ప్రతి ఆస్పత్రుల్లో అందిస్తున్న వైద్యసేవలు, నిబంధనలపై తనిఖీలు నిర్వహించాలన్నారు. ఫైర్‌సేఫ్టీ నిబంధనల అమలుపై దృష్టిని సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శిరీష, డాక్టర్లు రవిబాబు, రాధామోహన్, రాకేశ్‌కుమార్, స్పందన, డిప్యూటి డీఎంహెచ్ఓలు, ప్రోగ్రాం అధికారులు, ఐఎంఏ బాధ్యులు, వి.భాస్కరరావు, రంగారావు, సుదర్శన్, ప్రైవేటు వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ



చండ్రుగొండ, మే 29 - ప్రభాతవార్త:
గానుగపాడు గ్రామంలో ఉన్న సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో బుధవారం పచ్చిరొట్ట వితనతనాలు పంపిణీ ప్రారంభించారు. వ్యవసాయ శాఖ భూమికి సంబంధించి పట్టా పాస్ పుస్తకాలు ఉన్న రైతులకు కూపన్లు జారీ చేశారు. కూపన్ల ఆధారంగానే జీలుగుల విత్తనాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం సబిసడీపై ఇస్తున్న పచ్చిరొట్ట విత్తనాల కోసం రైతులు ఒక్కసారిగా పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మరోవైపు సర్వర్ పదేపదే మొరాయిస్తుండటంతో ఆన్‌లైన్ చేసే ప్రక్రియ ఆలస్యమైంది. పచ్చిరొట్ట విత్తనాలు తొలివిడతగా 30 కేజీలవి, 415 సంచులు మాత్రమే మండలానికివచ్చాయి. దీంతో విత్తనాలు తమకు దొరకదేమోనని రైతులు ఆందోళన పడ్డారు. మండలానికి 35 టన్నుల విత్తనాలు అవసరం ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులు డిమాండ్ పెట్టగా ప్రభుత్వం పండెండున్నర టన్నుల మాత్రమే విడుదల చేసింది. డిమాండ్ మేరకు విత్తనాలు సరఫరా చేయడంతో ప్రభుత్వం విఫలమైందని రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల అవసరాల మేరకు విత్తనాలు సరఫరా చేయాలని రైతు సంఘాల డిమాండ్ చేస్తున్నాయి.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు



చండ్రుగొండ, మే 29 - ప్రభాతవార్త:
రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని నకిలీ విత్తనాలు అంటగడితే డీలర్లపై కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి వినయ్, ఎస్సై మాచినేని రవిలు హెచ్చరించారు. మండలంలోని వివిధ నరగామాల్లో బుధవారం పోలీస్, వ్యవసాయ శాఖల అధికారుల ఆధ్వర్యంలో సంయుక్తంగా విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆమోదిత డీలర్ల వద్దనే విత్తనాలు తీసుకోవాలని, విధిగా బిల్లులు తీసుకోవడంతో పాటు బిల్లులను పంటకాలం పూర్తి అయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. చండ్రుగొండ, రవికంపాడు, పోకలగూడెం గ్రామాల్లో విత్తన షాపుల్లో ఈ తనిఖీలు నిర్వహించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## అన్ని పాఠశాలల విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 29 - ప్రభాతవార్త:
జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనందఖనిలో బుక్స్ గోడౌన్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పాఠ్యపుస్తకాల పంపిణీని కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాకు రావాల్సిన అన్ని పాఠ్య పుసనతకాలు జిల్లాకేంద్రానికి చేరుకున్నాయని, ఈ రోజు నుంచి అన్ని





మండల కేంద్రాలకు అన్ని పాఠ్య పుస్తకాలు సరఫరా అవుతాయని, పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలను అందజేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. మొత్తం నాలుగు లక్షల 46 వేల 280 పాఠ్య పుస్తకాలను మండల కేంద్రాలకు చేరుకొని అక్కడ నుంచి అన్ని పాఠశాలలకు ఈ వారంలో చేరుకుంటాయని అన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మండలానికి చెందిన పాఠ్య పుస్తకాలను ఎంఈవోకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్లు నాగరాజశేఖర్, సైదులు, మండల విద్యాధికారి జుంకీలాల్, బుక్స్ గోడౌన్ ఇంచార్జి రవి ప్రతాప్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## రైతురుణాల మాఫీ సత్వరమే చేయాలి



చండ్రుగొండ, మే 29 - ప్రభాతవార్త:
రైతులకు సంబంధించిన వనయవసాయ రుణాలను సత్వరమే మాఫీ చేసి కొతనత రుణాలు ఇవ్వాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు ఎస్‌కే ఉమర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయశాఖ ఏఈవో విజయ్‌కు మెమోరాండం అందించారు. అనంతరం ఉమర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నేపథ్యంలో రైతులకు ఇచ్చిన మాఫీ మేరకు రూ.2 లక్షల రుణమాఫీ సత్వరమే చేయాలని అన్నారు. రైతుబీమా పథకం అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో వరికూటి వెంకట్రావ్, భీముడు, తోలెం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రైతులందరికీ ఒకేదఫా రెండు లక్షలు రుణమాఫీ చేయాలి





**- రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు**

**పోతినేని సుదర్శన్‌రావు డిమాండ్**

*పాల్వంచ, మే 29 - ప్రభాతవార్త:* రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల రైతుల రుణమాఫీని ఒకేదఫా మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మంచికంటి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రైతు సోదరులందరికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో హామీ ఇచ్చిన మేరకు అన్ని హామీలు అమలు చేయాలని అన్నారు. రైతు భరోసా పేరుతో ఇస్తున్న డబ్బులను ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే ఎకరానికి రూ.7500 చొప్పున జమ చేయాలని, ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న ధాన్యానికి నష్టపరిహారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో సత్యనారాయణ, కొక్కెరపాటి పుల్లయ్య, కున్సోత్ ధర్మా, వెంకటేశ్వర్లు, దొడ్డ లక్ష్మీనారాయణ, సాంబశివరావు, కోబల్, లక్ష్మీ, శ్రీదేవి, సత్యనారాయణ, కనకరత్నం, జగన్నాథం, గోవిందు, వేణు, రాజా, శ్రీకాంత్, శంకర్, కృష్ణ, కేశవరావు, శ్రీనివాసరావు, వెంకట్రావ్, శ్రీను పాల్గొన్నారు.

## వర్షాకాలం సాగుకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయిః కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త:* వర్షాకాలం సాగుకు అవసరమైన విత్తనాలను రైతాంగానికి అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లాలో వ్యవసాయానికి అవసరమైన విత్తనాల లభ్యతపై విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు వర్షాకాలం సాగుకు అవసరమైన విత్తనాలను డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పత్తిసాగుకు 2.16లక్షల ఎకరాల్లో సాగుకు 5.41లక్షల ప్యాకెట్లు, వరిసాగుకు 1.65లక్షల ఎకరాల



సాగుకు 41,464క్వింటాలు, మొక్కజోన్నకు 4,816క్వింటాలు, మిర్చి సాగుకు 32క్వింటాళ్ల విత్తనాలు డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాకు 2.47లక్షల పత్తి విత్తనాల ప్యాకెట్లు ఉంటే రైతులు 29,130ప్యాకెట్లను కొనుగోలు చేశారన్నారు. జీలుగు, జనుము, పిల్లి పెసరకు 1,311 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సాగుకు అనుగుణంగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. డీలర్లు నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అందించాలని, నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగిసిందని, సేకరించిన ధాన్యానికి చెల్లింపులు పూర్తిచేసినట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జిల్లా అధికారి బాబూరావు, ఏడీఏ రవికుమార్, ఏవో సాయినారాయణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 2.60 లక్షల ఎకరాల్లో పత్తిసాగయ్యే అవకాశం

**- ఇప్పటి వరకు 2.60 లక్షల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయి- జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు**

*కొత్తగూడెం, మే 29 - ప్రభాతవార్త:* ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో పత్తి పంట 2.60 లక్షల ఎకరాలు సాగు చేసేందుకు అంచనా వేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... దాన్ని నిమిత్తం ఐదు లక్షల పత్తి ప్యాకెట్లు అవసరం ఉందని, ఇందులో భాగంగా 2.60 లక్షల పత్తి ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం 35 వేల ప్యాకెట్లు రైతులు తీసుకున్నారని, ఇంకా మిగిలిన రావాల్సిన ప్యాకెట్లు కూడా రెండు రోజుల్లో వస్తాయని, అదే విధంగా 1.60 ఎకరాల్లో వరి సాగు అయ్యే అవకాశం ఉందన్నారు. దీని నిమిత్తం 40 వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉందని అన్నారు. ఈ విత్తనాలు కూడా అందుబాటులో ఉన్నాయని, మిర్చి 30 వేల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా దీని నిమిత్తం 32 క్వింటాళ్ల విత్తనాల అవసరం ఉందని, ఇవి కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులకు విత్తనాల విషయంలో ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఒక పక్కా ప్రణాళిక ప్రకారం అందుబాటులో ఉంచడం జరిగిందని, పచ్చిరొట్ట విత్తనాలైనా జీలుగులు 3900 క్వింటాలు అవసరం ఉందన్నారు. ఇందులో 2600 క్వింటాళ్లు భద్రాద్రి జిల్లాలోని అన్ని సహకార సంఘాల ద్వారా అందుబాటులో ఉంచామని, మిగిలిన 1300 ఒక వారంలో వస్తాయని, ఒకవేళ ఎక్కువ అవసరం ఉన్నా కానీ ఎటువంటి ఇబ్బంది లేకుండా పత్తి రైతుకు అందుబాటులో ఉండే విధంగా చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించడం జరిగిందన్నారు. పిల్లి పెసర 100 క్వింటాళ్ల అవసరం ఉందని, ఇవన్నీ అందుబాటులో ఉన్నాయని, అదే విధంగా జనుము 210 క్వింటాళ్లు అవసరం ఉందని, అందుబాటులో ఉందని, పత్తి విత్తనాలు పొడుదుక్కుల్లో వేయవద్దని, పత్తి విత్తనాలను తేమ అవసరం కావున సుమారు రెండు దుక్కుల వర్షం అనగా 60 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాత విత్తనాలు వేసుకుంటే అన్ని మొలకెత్తుతాయని, వ్యవసాయ శాఖ సూచనలు పాటించి విత్తనాలు వేసుకోవాలని కోరారు.

# అరుణ్‌ఖాన్ మృతికి ఐఎన్‌టీయూసీ నాయకుల సంతాపం

*రుద్రంపూర్, మే 29 - ప్రభాతవార్త:* రామవరం పంజాబ్‌గడ్డలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అరుణ్‌కాన్ మరణవార్త తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ రామవరంలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పాతఃర్టకి చివరి శ్వాస వరకు పార్టీకి సేవలందించిన అరుణ్‌కాన్ మరణించడం చాలా బాధాకరమని అన్నారు. వారికుటుంబానికి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తూ భవిష్యత్తులో వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. హుస్సేన్, జానీపాషా, సత్యరాజు,గోరె బాబురావు, గద్దం రాంచందర్, హరిసింగ్, జెట్టి మోహన్, జంపాల సారంగపాణి, భూక్యా నాగరాజు, బోలసింగ్, కుక్కల శివ, అబ్బాస్, నజీర్‌లాల్, మహమూద్ ఉర్సు వెంకన్న, గణేష్, మల్లారపు కొమరయ్య, కుమార్, శ్రీనివాస్ నాయక్, మూడ్ మోహన్‌పాషాలు ఉన్నారు.






**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



*పాల్వంచ రూరల్, మే 29 - ప్రభాతవార్త:* పాల్వంచలో జరిగిన కాంగ్రెస్ నాయకుడు బాలశౌరి కుమార్తె వివాహ వేడుకలో నూతన వధూవరులను జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆశీర్వదించారు. జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌లు పాల్గొని ఆశీర్వదించి ప్రజలతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యకర్తలు, నాయకులతో మాట్లాడారు.

## ఉద్యోగ నియామకాలు

*కొత్తగూడెం టౌన్, మే 29 - ప్రభాతవార్త:* ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థలో 1962, 102 వాహనాలలో పైలెట్ (డ్రైవర్) ఉద్యోగాల కోసం ఆసకితత కలిగిన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను, ఒక జిరాక్సు సెట్‌ను వెంట తీసుకొని ఇంటర్వ్యూకి హాజరుకావాలని అన్నారు. పైలెట్‌కి కావాల్సిన అర్హతలు వయస్సు 22 నుంచి 35 సంవత్సరాల, ఎత్తు 5.4 అడుగులు, విద్యార్హత 10వ తరగతి పాసై ఉండాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రిలో ఇంటర్వ్యూ ఉంటుందని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ తెలిపారు.

## చోరీకి పాల్పడుతున్నవ్యక్తి అరెస్టు



*కొత్తగూడెం క్రైం, మే 29 - ప్రభాతవార్త:* కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో వన్‌టౌన్ సీఐ ఎం.కరుణాకర్ తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో అనుమానాస్పద స్థితిలో కనిపించిన వ్యక్తిని ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెప్పడంతో పాటు పారిపోయేందుకు ప్రయత్నించాడు. ఆ యువకుడిని పట్టుకొని ప్రశ్నించగాతన పేరు జుంజునూరి శ్రీను ని దొంగతనాలకు వచ్చినట్లు అంగీకరించారు. విచారించగా సింగరేణి క్వార్టర్లలో వరుస చోరీలకు పాల్పడుతున్న విషయాలు చెప్పాడు. శ్రీను గతంలో సింగరేణి క్వార్టర్స్, ఎంఆర్‌వో ఆఫీస్ వద్ద, సంత వద్ద ఉన్న రెండు ఇండ్లలో చోరీ చేసినట్లు తెలిపాడు. అతన్ని అరెస్టు చేసి కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ కరుణాకర్ రిమాండ్‌కు తరలించారు.


## యూనిఫారం అందజేయాలి

*ఆత్మకూరు(ఎస్),29మే,ప్రభాతవార్త :* పాఠశాలలు పునఃప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు అందజేయాలని డీఆర్‌డీవో పిడి మధుసూదన్‌రావు అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను మహిళా సంఘాల ద్వారా మండల కేంద్రంలో కుట్టిస్తుండగా, కట్టు మిషన్ కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు.

# తూనికలు లేవు.. కొలతలు లేవు!

## అడ్రస్ లేని తూనికల కొలతల అధికారులు...!

## తూకాల్లో మోసపోతున్న వినియోగదారులు



**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :** చుక్క తెగి రాలినట్లు చాలా కాలం తర్వాత ఖమ్మం నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనఖీలు చేశారు. నగరంలో పేరు గాంచిన పెద్ద పెద్ద హోటల్‌లో నిల్వ ఆహారం విక్రయిస్తున్నారని తేలింది. అదే మాదిరిగా తూనికలు కొలతలు విషయంలో ఆ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తే తూకాల్లో మోసాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో బయటపడుతుంది. పెట్రోల్ బంకుల నుంచి మొదలుకొని సైకిల్‌పై తట్టలు ఉంచి చేపలు విక్రయించే చిరు వ్యాపారుల వరకు అనేక మంది తూకాల్లో మోసాలు చేస్తున్నారు. బంకులో లీటర్ పెట్రోల్ పోంచుకున్న వినియోగదారుడు మోసపోయిన తర్వాత తనకు పెట్రోల్ తక్కువ వచ్చిందంటూ గొడవ పడుతున్నాడు. బంకు నిర్వహకులు నయానో భయానో సర్ది చెప్పి పంపిస్తున్నారు. కూరగాయల బండ్లపై చిరు వ్యాపారులు కూడా సరైన కాటాలు వేసేందుకు పట్టుకునే చోట గొలుసు ఉపయోగించాల్సి ఉండగా తన చేతిలోని కాటాను ఎటు అంటే అటు వంచేందుకు వీలుగా ఇనుపకడ్డీని ఉపయోగిస్తున్నారు. సైకిళ్లపై తట్టల్లో చేపలు విక్రయించే వారంతా ఇటువంటి కాటాలని ఉపయోగిస్తున్నారు. తెలివైన వినియోగదారులు ప్రశ్నిస్తే కొంత మెరుగ్గా కాటా వేస్తున్నారు. లేకుంటే ఇష్టానుసారంగా కాటాను వంచి మోసం చేస్తున్నారు. ఈ పద్ధతి నిబంధనలకు పూర్తిగా విరుద్ధం అయినా సంవత్సరాల తరబడి ఇదే పద్ధతి నడుస్తోంది. బహిరంగంగా రోడ్డుపైనే ఈ విదానం నడుస్తోంది. అయినా తనిఖీ చేసి అధికారి లేడు, ప్రశ్నించే నాథుడు లేడు. ఆయిల్ బంకులతో సహా అంగడిలో చిరు వ్యాపారుల వరకు అన్నింటిపై తరచూ తనిఖీలు చేస్తుంటేనే మోసాలు చేసే వ్యాపారుల్లో భయం ఉంటుంది.

కానీ ఆ శాఖ అడ్రస్ లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. శర వేగంగా అన్ని రంగాల్లో విస్తరిస్తున్న ఖమ్మంనగరంలో అనేక రకాల వ్యాపారాలు అదే విధంగా విస్తరిస్తున్నాయి. ఆయా వ్యాపారాల్లో లాభాల కోసం కొందరు అక్రమార్కులు తూకాల్లో మోసం చేసి వినియోగదారులను నష్టపరుస్తున్నారు. ఖమ్మంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ నుంచి మొదలుకొని అంగట్లో ఉన్న చేపల మార్కెట్ వరకు ఈ మోసాలు నిత్యం కొనసాగుతూనే ఉన్నాయి. మిర్చి తుకాలతో సహా ఇతర పంటలకు సంబంధించి తూకాల్లో మోసం జరుగుతుందంటూ ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో రైతులు తిరగబడిన సందర్భాలు అనేకం చూసాం. ఈ మోసాలపై జిల్లా అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేయడంతో పాటు రైతులు ఘర్షణ పడిన సందర్భాలు అనేకం. ఎలక్ట్రానిక్ కాటాల్లో సైతం టెక్నాలజీని ఉపయోగించి తూకంలో మోసం చేస్తున్న కొందరు వ్యాపారులు ఉన్నారు. తూనికల కొలతల శాఖ ప్రధానమైన వ్యాపార రంగాలపై తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే తప్ప ఈ మోసాలు అదుపులోకి రావు. కానీ ఎంతో ప్రాముఖ్యం కలిగిన ఆ శాఖ అధికారులు కనీసం నెలకు ఒక్కసారైనా ఆకస్మిక తనిఖీలు జరిపి కేసులు నమోదు చేసిన సందర్భాలు దాదాపు లేవు. నెలకు ఒకసారి కాదు సంవత్సరానికి ఒకసారి కూడా తప్పుడు తూకాలకు పాల్పడే వారిపై ఆకస్మిక దాడులు నిర్వహించి కేసులు పెట్టిన దాఖలాలు లేవు. ఆ శాఖ నిర్ధిష్టంగా ఎవరైనా ఫిర్యాదు చేసి వెంట పడితే తప్ప అది కూడా ఆయిల్ బంకుల్లో దాడులు



జరిపిన సందర్భాలు ఉన్నాయి. తూనికలు కొలతల శాఖ పరిధిలో నిబంధనలను పాటించకుండా అడ్డగోలుగా తూకాలు వేస్తున్న వారు బహిరంగంగా బజార్లో కనిపిస్తూ ఉంటారు. ప్రధానంగా ఆయిల్ బంకుల్లో మోసాలు జరుగుతున్నాయి. అంటూ తరచూ ఆరోపణలు అంటూ తరచూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయిల్ లేదా పెట్రోల్ లీటర్ కొనుగోలు చేస్తే ఆ బైక్‌పై తిరిగిన వినియోగదారుడు కొలతలు తక్కువగా వచ్చిందంటూ బంకు దగ్గరకు వచ్చి బంకు నిర్వహకులపై గొడవ పడుతున్న సందర్భాలు అనేకం కనిపిస్తుంటాయి. బంకు యజమానులు ఆ వినియోగదారుని ఏదోలా సర్దిచెప్పి మళ్లీ పెట్రోల్ పోయడం వంటి చర్యలు చేపట్టి పంపిస్తుంటారు. కానీ ఆ కొలతల్లో జరుగుతున్న మోసం మాత్రం అలాగే కొనసాగుతూ ఉంటుంది. ప్రధానంగా ఖమ్మం నగరంలో చర్చి కాంపౌండ్ నుంచి మొదలుకొని నగరంలో చేపల మార్కెట్ ఇల్లందు రోడ్డులో ఉన్న చేపలు మార్కెట్ బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో సైకిళ్లపై తట్టల్లో తీసుకొచ్చి చేపలు విక్రయించేవారు సరైన కాటాలు ఉపయోగించడం లేదు. కాటాను పట్టుకొని తూకం వేసే వ్యక్తి ఆ కాటాకు గొలుసు లేకుండా పూర్తిగా ఇపుప కడ్డినే చేతుల్లో ఉంచుకొని ముగ్గ లేకపోయినా ముగ్గ ఉన్నట్లు ఎలా అంటే అలా ఆ కాటాను ఉంచుకునేందుకు వీలుగా ఉండే కాటాను ఉపయోగిస్తున్నారు. ప్రశ్నించిన వినియోగదారుడు తూకం సరిగా వేయించి కొనుగోలు చేస్తున్నాడు. ప్రశ్నించడం తెలియని వినియోగదారులు ఆ తూకాల్లో మోసపోతున్నారు. వారి చిన్న వ్యాపారులే కావచ్చు కానీ అక్కడ మోసం జరుగుతుంది నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆ కాటాలను మార్పించాల్సి ఎవరు వాటితో పాటు నగరంలో తూకంలో మోసాలకు ఆస్కారం ఉన్న విభాగాలపై తరచూ ఆకస్మిక తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తే మోసం చేసే వ్యాపారుల్లో భయం ఏర్పడుతుందని పలువురు అంటున్నారు. ఇటీవల వార్త పత్రికలో " నిఘా నిల్ నిలువ బిర్యానీ ఫుల్ " అనేక శీర్షికతో హోటళ్లలో జరుగుతున్న మోసాలపై ప్రచురించిన కథనం తర్వాత ఫుడ్ సెప్టీ అధికారులు నగరంలోని పేరుగాంచిన పెద్ద పెద్ద హోటళ్లపై తనిఖీలు చేపడితే నిలువ ఉన్న ఆహారం వంట గదిలో మురుగు వాసనతో సహా అనేకం బయటపడి కేసులు దాకా వెళ్లిన విషయం తెలిసింది. తూకాల్లో మోసాలపై కూడా తూనికల కొలతల శాఖ ఆకస్మిక దాడులు నిర్వహిస్తే ఆయా మోసాలు బయటపడే అవకాశం ఉంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో 6 మండలాల్లో 12,191 ఓట్లు నమోదు

**సత్తుపల్లి, ప్రభాతవార్త:**

సత్తుపల్లి నియోజకవర్గంలో సోమవారం జరిగిన శాసన మండలి పట్ట భద్రుల ఉప ఎన్నికల్లో అధికారులు ఏర్పాటు చేసిన 6 మండల కేంద్రాల్లో 23పోలింగ్ బూత్‌లోల మొత్తం ఓటర్లు 17345 మందికి గాను 12,191 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సారి జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో దారుణంగా 68 శాతం నినయోజకవర్గంలో పోలైంది. ఇందులో పరుష పట్ట భద్రులైన ఓటర్లు 7,629 మంది కాగా, మహిళా పట్ట భద్రులు 4562 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ల్‌లో నమోదైన ఓట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండల కేంద్రమైన ఏన్కూరులో రెండు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయగా, 287వ బూత్‌లో 547 మంది ఓట్లు పోలవగా, వీరిలో పురుషులు 354 మంది, మహిళలు 193 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 288వ బూత్‌లో 543 ఓట్లు పోలవగా, పురుషులు 382 మంది, మహిళలు 161 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రమైన కల్లూరులో 4 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయగా 289వ బూత్‌లో 635 ఓట్లు పోలుకాగా, పురుషులు 416 మంది, మహిళలు 219 మంది ఓటు వేశారు. 290వ బూత్‌లో 606 మంది ఓట్లు వేయగా, వీరిలో పురుషులు 370 మందికాగా, మహిళలు 236 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 291వ బూత్‌లో 633 మంది ఓటు వేయగా, వీరిలో పురుషులు 402 మంది మహిళలు 231 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 292వ బూత్‌లో 621 మంది ఓట్లు వేయగా, వీరిలో పురుషులు 403 మంది, మహిళలు 218 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెనుబల్లి మండల కేంద్రంలో రెండు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయగా 370 బూత్‌లో 809 మంది ఓట్లు వేయగా ఇందులో పురుషులు 521 మంది, మహిళలు 288 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 371వ బూత్‌లో 774 మంది ఓట్లు వేయగా, పురుషులు 521 మంది, మహిళలు 288 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రమైన సత్తుపల్లిలో 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. 374వ బూత్‌లో 374 మంది ఓట్లు వేయగా, ఇందులో పరుషులు 219 మంది, మహిళలు 155 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 375వ బూత్‌లో 372 మంది ఓట్లు వేయగా, పురుషులు 219 మంది, మహిళలు 153 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 376వ బూత్‌లో 378 మంది ఓట్లు వేయగా, పురుషులు 189 మంది, మహిళలు 189 మంది తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 377వ బూత్‌లో 283 మంది ఓట్లు వేయగా, పురుషులు 152 మంది, మహిళలు 131 మంది తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 378వ బూత్‌లో 354 మంది ఓట్లు వేయగా, పురుషులు 212 మంది, మహిళలు 142 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 379వ బూత్‌లో 257 మంది ఓట్లు వేయగా, పురుషులు 146 మంది, మహిళలు 111 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 380వ బూత్‌లో 368 మంది ఓట్లు వేయగా, పురుషులు 210 మంది, మహిళలు 158 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 381 వ బూత్‌లో 314 మంది ఓట్లు వేయగా, ఇందులో పురుషులు 181 మంది,మహిళలు 133 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 382వ బూత్‌లో 291 మంది ఓట్లు వేయగా, పురుషులు 185 మంది, మహిళలు 106 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 383వ బూత్‌లో 256 మంది ఓట్లు వేయగా, పురుషులు 157 మంది, మహిళలు 99 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రమైన తల్లాడలో 3 పోలింగ్ బూత్‌లు ఏరాటు చేయగా, 386వ పోలింగ్ బూత్‌లో 822 ఓట్లు పోలవగా, పురుషులు 528 మంది, మహిళలు 294 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 387వ బూత్‌లో 511మంది ఓట్లు వేయగా, పురుషులు 350 మంది, మహిళలు 161 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 387/ ఎ బూత్‌లో 514 ఓ ట్లు పోలవగా, పురుషులు 357 మంది, మహిళలు 157 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల కేంద్రమైన వేంసూరులో 2 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయగా, 390వ బూత్‌లో 802 మంది ఓట్లు వే యగా, పురుషులు 485 మంది, మహిళలు 317 మంది ఓట్లు వేశారు. 391వ బూత్‌లో 723 ఓట్లు పోలవగా, ఇందులో పురుషులు 443 మంది, మహిళలు 283 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పై పోలింగ్ బూత్‌లలో అత్యధికంగా సత్తుపల్లిలోని 376వ బూత్‌లో 378 ఓట్లు పోలై 75.6 శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా ఇక్కడే 383వ బూత్‌లో 256 ఓట్లు పోలై 63.37 శాతం పోలింగ్ నమోదైంది.



# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరపాలి




- మణుగూరు ఏరియాలో ఏర్పాట్లు పరిశీలించిన ఇన్‌చార్జి జీఎం లక్ష్మిపతిగౌడ్

**మణుగూరు, ప్రభాతవార్త, మే 29 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్నిఏర్పాట్లు త్వరగా పూర్తిచేయాలని ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.లక్ష్మిపతిగౌడ్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా అధికారులతో కలిసి పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జూన్ 2న మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలు వద్దగల తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. అక్కడి నుంచి తెలంగాణ రన్‌ను ప్రారంభించి, హనుమాన్‌టెంపుల్ వద్దగల అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటల నుంచి పీవీకాలనీ భద్రాద్రి స్టేడియంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు ఏరియా ఉత్తమ కార్మికులను సన్మానించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజలతో పాటు కాలనీలవాసులు, సింగరేణీయుల కుటుంబ సభ్యులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్వోటూ జీఎం డి.శ్యామ్‌సుందర్, ఏజీఎం (సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు నర్సిరెడ్డి, డీజీఎం (పర్సనల్) సలగల రమే ష్, పర్సనల్ అధికా రులు సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెగ తాగేశారు!

- -ఎండల్లో ఊగేశారు
- -మందుబాబుల కిక్కే కిక్కు
- -మద్యం విక్రయాల జోరు
- -3 నెలల్లోనే రూ.567 కోట్ల విక్రయాలు
- -పొంగిన చిల్డ్ బీరు
- -పెరిగిన ఆదాయం జోరు
- -వరుస ఎన్నికల ఎఫెక్ట్



**భద్రాచలం, ప్రభాతవార్త :**

పెరిగిన ఎండలకు పెగ్గులు పెరిగాయి. చిల్డ్ బీరు చిందులేసింది. గ్లాసులు యమ సవ్వడి చేశాయి. మందు కిక్కుతో ఎండ సైతం పరార్. మద్యం విక్రయాలకు రెక్కలొచ్చాయి. ఈ వేసవి మూడు నెలల్లోనే మన మందుబాబులు ఏకంగా రూ.567 కోట్లు మద్యం తాగేశారు. ఎన్నికల ఎఫెక్ట్ మద్యం విక్రయాలకు ఊపు తెచ్చింది. ఉభయ ఖమ్మం జిల్లాలోని 210 వైన్‌షాపులు, 50 బారులు, మూడు క్లబ్‌ల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. ఇందుకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం ...

### -మద్యం విక్రయాల జోరు

ఉభయ ఖమ్మం జిల్లాలో మద్యం విక్రయాలు ఈ వేసవిలో జోరుగా సాగాయి. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో మద్యం అమ్మకాలు అమాంతం పెరగడం గమనార్హం. మార్చి నెలలో 2 లక్షల 70 వేల కేసుల లిక్కర్ అమ్మకాలు జరిగాయి. 1లక్ష 86వేల బీర్ల విక్రయం జరిగింది. ఒక్క మార్చి నెలలో 206 కోట్ల మద్యం విక్రయాలు చోటుచేసుకోవడం గమనార్హం. ఇక ఏప్రిల్‌నెలలో కూడా అదే ఊపు కనిపించింది. 2 లక్షల 13 వేల లిక్కర్ కేసులు, 2లక్షల 25వేల బీర్లు అమ్మారు. రూ.181 కోట్ల ఆదాయం లభించింది. ఇక మే నెలలో ఇప్పటి వరకు 2 లక్షల 32 వేల కేసుల లిక్కర్ కేసులు, 1 లక్ష 58వేల బీర్ల అమ్మకాలు జరిగాయి. దీంతో మే నెలలో ఇప్పటికే రూ.180 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. ఉభయ ఖమ్మం జిల్లాలో 210 వైన్‌షాపులు, 50 బార్లు, 3 క్లబ్బుల ద్వారా ఈ మద్యం విక్రయాలు జరిగాయి. ఈ వేసవిలో మార్చి,ఏప్రిల్, మే నెలలో మొత్తంగా రూ.567 కోట్ల మద్యం విక్రయాలు జరగడం విశేషం. ఇదిలా ఉండగా గత ఏడాది మార్చి నెలలో రూ.227 కోట్లు, ఏప్రిల్‌లో రూ.158 కోట్లు, మే లో రూ.219 కోట్లు మద్యం విక్రయాలు చోటుచేసుకున్నాయి. గత ఏడాది 2023 నవంబర్‌లో రూ.100 కోట్లు డిశంబర్‌లో రూ.263 కోట్లు మద్యం విక్రయాలు జరిగాయి.

### -వరుస ఎన్నికల ఎఫెక్ట్

మద్యం విక్రయాల జోరు పెరగడానికి పెరిగిన వేసవితో పాటు ఎన్నికల ఎఫెక్ట్ ప్రధాన కారణంగా చెప్పవచ్చు. నవంబర్, డిశంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగడం, మేలో పార్లమెంట్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగడం మద్యం విక్రయాలు అమాంతంగా పెరిగాయి. మందుబాబులు భారీగానే మద్యం సేవించారు. బెల్ట్‌షాపుల్లో కూడా మద్యం విక్రయాలు ఊపందుకున్నాయి. ఏదేమైనా ఈ సారి మద్యం విక్రయాలు జోరు పెరగడంతో ప్రభుత్వానికి ఆదాయం కూడా గణనీయంగానే వచ్చింది. ఇక జూన్ నుంచి వర్షాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మద్యం విక్రయాలు కాస్త తగ్గుముఖం పట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. అయితే గ్రామపంచాయతీ ఎన్నికలు తెరపైకి వస్తే మాత్రం మద్యం విక్రయాలు రెట్టింపు అయ్యే అవకాశం లేకపోలేదు.





- మణుగూరు ఏరియాలో పర్యటించిన ఎంవోఈఎఫ్ అండ్ సీసీ కత్తుల తరుణ్‌కుమార్

**మణుగూరు, ప్రభాతవార్త, మే 29 :**

# పర్యావరణ పరిరక్షణ నిరంతర ప్రక్రియ

పర్యావరణ పరిరక్షణ అనేది నిరంతర ప్రక్రియ అని కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ హైదరాబాద్ విభాగం డైరెక్టర్, సైంటిస్ట్, ఐఆర్‌వో, ఎంవోఈఎఫ్ అండ్ సీసీ కత్తుల తరుణ్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కేపీయూజీ, పీకేఓసీ గనులను సందర్శించి వ్యూపాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను, పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను, అమలుచేస్తున్న నిబంధనలను పరిశీలించారు. సెట్టింగ్ పాండ్స్, రాక్ టోవాల్స్, క్రషర్స్, బెల్ట్‌కన్వేయర్స్, ఈటీ టాపీ, ఎస్టీపీ, గొర్రెపేటవాగు బండ్, మొక్కలు పెంచే పద్ధతిని కూడా ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పీకేఓసీ-2 సైట్ ఆఫీస్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జీఎం కార్పొరేట్(ఎన్విరాన్‌మెంట్) జేవీఎల్ గణపతి, ఏరియా ఇన్‌చార్జి మేనేజర్ తాళ్లపల్లి లక్ష్మిపతిగౌడ్, ఎస్వోటూ జీఎం శ్యామ్‌సుందర్, వీరభద్రుడు, రాంబాబు, వెంకటేశ్వరరెడ్డి, మధుబాబు, జే.శ్రీనివాసరావు, రవికిరణ్, సీహెచ్ శ్రీనివాస్, సర్వర్‌నబీ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




## లారీఓనర్లు, డ్రైవర్ల సంక్షేమం కోసం పనిచేయాలి

### మణుగూరు 14, 16 టైర్స్ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ సమావేశంలో నాయకులు



**మణుగూరు, ప్రభాతవార్త, మే 29 :**
లారీ ఓనర్లు, డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రతిఒక్కరు పనిచేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంటు ఆవరణలో 14, 16 టైర్స్ టిప్పర్, లారీ డ్రైవర్ల వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. లారీ యజమానుల అసోసియేషన్ వెల్ఫేర్ సంఘం మౌళికంగా ఒప్పుకున్న ఒప్పందాన్ని అగ్రిమెంటు చేయాలన్నారు. ఓనర్ల సంక్షేమంతో పాటు డ్రైవర్ల సంక్షేమం కోసం కృషిచేయాలన్నారు. పనిభారాన్ని తగ్గించాలని కోరారు. అనంతరం అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా నెల్లూరి నాగేశ్వరరావు, అధ్యక్షులుగా శ్యామ్‌కుమార్, కార్యదర్శిగా పి.సతీష్, ట్రెజరర్‌గా ఎం.ముత్తయ్యలతో పాటు మరికొంతమంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు, సాంబశివరావు, వి.వెంకన్న, సాంబయ్య, కోటేశ్వరరావు, సతీష్, రంజిత్, వీరు, జగదీష్, తిరుపతి, వేణు, నాగరాజు, సాయిబాబు, రషీద్, దుర్గారావు, సింగ్, ప్రభాకర్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## అందని వేతనాలు

### మణుగూరు ఏరియాలో సమ్మెకు దిగిన కేసీఎస్ కార్మికులు



**మణుగూరు, ప్రభాతవార్త, మే 29 :**
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కోల్ శాంప్లింగ్ ప్రైవేట్ కంపెనీ(కేసీఎస్)లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు అందక సమ్మె బాటపట్టారు. సమ్మె చేస్తున్న కార్మికులను బుధవారం ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.వెంకటేశ్వర్లు, ఆర్.భిక్షంలు కలిసి మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రెండు నెలలుగా కార్మికులకు వేతనాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయినప్పటికీ యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. జీతాలు చెల్లించేవరకు విధులకు హాజరయ్యేదిలేదన్నారు. కార్మికుల న్యాయం జరిగేవరకు ఏఐటీయూసీ అండగా ఉండి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదెర్ల సురేందర్, సీతారాములు, అంజద్‌ఖాన్, సందీప్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందచేత

**పాలకుర్తి, మే 29 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికిచెందిన దామెరస్వామి ఇటీవల మృతిచెందాడు. ఈసందర్భంగా వారి కుటుంబానికి ఆత్మీయ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో బుధవారం 50కేజీల బియ్యం అందచేశారు. ఈకార్యక్రమంలో బిర్రు సోమేశ్వర్, ముసుకు కేశవరావు, అనుముల మహేందర్, ఏదునూరి మదర్, తొడుసు మల్లేశ్, అనంతుల పురుషోత్తం, యార రాజు, బిర్రు వెంకటేశ్వర్లు, జక్కుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సామూహిక వివాహ మహోత్సవం

### అన్నారం గ్రామంలో కళ్యాణవేదిక
### శ్రీచినజీయర్‌స్వామి పర్యవేక్షణలో వివాహాలు
### అన్నిఏర్పాట్లు పూర్తిచేసిన దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ



**మణుగూరు, ప్రభాతవార్త, మే 29 :**
నేడు మణుగూరు మండలం అన్నారం గ్రామంలో ఉదయం 9గంటలకు శ్రీ త్రిదండి చిన్న శ్రీ వ ు న్నా ర ా య ణ రామానుజస్వామివారి ప్రత్యేక పర్యవేక్షణా సహకారంతో, దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివాసీల సామూహిక వివాహ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఒకే వేదికపై సుమారు 165 జంటలకు వివాహం జరిపించనున్నారు. శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయన రామానుజస్వామివారి ప్రత్యేక పర్యవేక్షణలో పెళ్లిల్లు జరుపనున్నారు. ఈ కార్యక్రమాన్ని



విజయవంతం చేసేందుకు దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ప్రత్యేకంగా కళ్యాణ పందపాలు, కళ్యాణవేదికలు ఏర్పాటుచేసి కొబ్బరిమట్టలు, మామిడి తోరణాలతో అలంకరించారు. ఈ ఏర్పాట్లను చినజీయర్‌స్వామి శిశ్యుడు దేవానాథ్ చినజీయర్‌స్వామి, దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ దగ్గరుండి పరిశీలించారు. ఈ కళ్యాణవేదికల వద్ద 10వేల మందికి భోజనవసతి కల్పించనున్నట్లు గంటా రాధ తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 29 :**
మణుగూరు ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ దోసపాటి వెంకటేశ్వరరావు-లక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా నిరుపేద కుటుంబాలకు బుధవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కిరాణామర్చంట్ అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు, కేసా ప్రసాద్, బొగ్గవరపు అంజలి, శేషుబాబు, బండారు నర్సింహారావు, దింటకుర్తి బ్రహ్మయ్య, చిత్తలూరి రమేష్‌బాబు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

### పరీక్షలకు 87మంది విద్యార్థుల గైర్హాజరు.. డీఐఈవో ఆంజనేయరాజు



**జనగామ టౌన్, మే 29 ప్రభాతవార్త :**
ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయసంవత్సరం అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నాల్గవరోజైన బుధవారం మాథ్స్-IIబి, జూవాలజీ-II, హిస్టరీ-II పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డీఐఈవో ఆంజనేయరాజు తెలిపారు. ఈసందర్భంగా డీఐఈవో మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కాగా, బుధవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 1275మంది హాజరు కావాల్సి ఉండగా 36మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 1239మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు హాజరు కావాల్సిన మొత్తం విద్యార్థులు 312మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 30మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 282మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 442మంది విద్యార్థులకు గాను 15మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కాగా 427మంది హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 90మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 6మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కాగా 84మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. బుధవారం ఉదయం జరిగిన ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 1587మంది విద్యార్థులకు గాను 66మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 1521మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 532మంది విద్యార్థులకు గాను 21మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 511మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు డీఐఈఓ తెలియచేశారు.

## ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం

### టీపీటీఎఫ్ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలు

**జనగామ టౌన్, మే 29 ప్రభాతవార్త :**
సంఘటిత ఉద్యమాల ద్వారా మాత్రమే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.నర్సింహారెడ్డి అన్నారు. టీపీటీఎఫ్ ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం టీపీటీఎఫ్ జనగామ జిల్లాశాఖ ఆధ్వర్యంలో టీపీటీఎఫ్ ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యాలయం ఉమాపతి భవన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.నర్సింహారెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ ఆహ్వానితులుగా ఫెడరేషన్ సీనియర్ నాయకులు డి.నరసింహారెడ్డి, టి.రామచంద్రం, సీహెచ్.రవీందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.నరినసంహారెడ్డి టీపీటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎ.నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో 1944నుంచి ఏపీటీఎఫ్‌గా విద్యారంగంలో సేవలందించిన ఫెడరేన్ తెలంగాణ ఏర్పడిన తరువాత టీపీటీఎఫ్‌గా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల సాధనలో రాజీలేని సమరశీల పోరాటాలు చేస్తుందన్నారు.

ప్రస్తుతం ఉపాధ్యాయులు పొందుతున్న సౌకర్యాలన్నీ ఉద్యమాల ద్వారానే సాధించామన్నారు. ప్రస్తుతం ఉద్యమాలు బలహీనపడ్డాయని, పాలకవర్గాలు ప్రజా ఉద్యమాల పైన ఉద్యమకారులపైన ఉక్కుపాదం మోపుతున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదని అన్నారు. సంఘటిత ఉద్యమాల ద్వారా మాత్రమే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య ద్వారా మాత్రమే సామాజిక అభివృద్ధి సాధ్యమని విశ్వసిస్తూ టీపీఎఫ్ పేద, బడుగు బలహీనవర్గాలకు విద్యనందించే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నిరంతరం కృషిచేస్తుందన్నారు. జిల్లా అధ్యక్షులు బి.లక్షనమయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్.రాజు మాట్లాడుతూ పాఠశాలల్లో సర్వీసు పర్సన్లను నియమించాలని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాన్ని తక్షణమే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు వై.వజ్రయ్య, బి.వెంకన్న, సత్యనారాయణరెడ్డి, అంకుషావలి, జె.రాజేందర్, మండలబాధ్యులు ఎ.రాజారెడ్డి, వరప్రసాద్, వి.వసంత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారుల అభిమానాన్ని చూరగొనాలి వాహనదారులకు సీటుబెల్టు తప్పనిసరి ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాస్



క్రైం ఖమ్మం, మే 29, ప్రభాతవార్త:

ఆధికృత డీలర్ల వద్ద ద్విచక్ర ఫోర్ వీలర్లు కొనుగోలు సందర్భంలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించి వ్యాపార అభివృద్ధికి దోహదపడుతూ వినియోగదారుల అభిమానాన్ని చూరగొన్నానని ఖమ్మం నగర ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాస్ సూచించారు. బుధవారం వివిసి మోటర్స్ ద్వారా మహీంద్ర ఎక్స్‌యువి త్రిఎస్ఓ గ్రాండ్ డెలివరీస్ నాలుగు చక్రాల వాహనాన్ని మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా కష్టమర్లకు అందజేసిన అనంతరం మాట్లాడుతూ ఈ వెహికల్ ఇంత త్వరగా బహిరంగ మార్కెట్‌లో డిమాండ్ రావడం మద్యతరగతి వారికి అందుబాటు ధరకే కొనుగోలు చేయడం విశేషమన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హెల్మెట్ లేకుండా వాహనం నడపవద్దని ప్రధానంగా సెల్‌ఫోన్లు వాడుతూ ప్రమాదాన్ని కొని తెచ్చుకోవద్దని సూచించారు. వివిసి మోటర్ల యాజమాన్యం కష్టమర్లను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ నిబంధనలు అవగాహన కల్పిస్తూ వారికి కూడా ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు డెలివరి చేయవద్దని వివరించారు. ఇప్పటి వరకు మహీంద్ర ద్వారా ఒకేసారి ఖమ్మంలో పెద్ద ఎత్తున వినియోగదారుల నుంచి మంచి ఆఫర్లు వస్తున్నాయని వివిసి మోటర్ల మేనేజింగ్ డైరెక్టర్ వంకాయల పాటి రాజేంద్రప్రసాద్ వివరించారు. తొలిరోజు మొదటి ఐదు డెలవరీలను అపర్ణ, సమీరా, సునిత, ఉపేందర్, నిఖిల్ కుమార్‌కు ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు చేతుల మీదుగా కొనుగోలుదారులకు అందజేశారు.

## మే 31లోపు ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:

ఈనెల 31లోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పోచంపల్లి మండలం శివారెడ్డిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. కొనుగోలు పూర్తి కావస్తున్నందున కొనుగోలు కేంద్రాన్ని మూసివేయాలని, జిల్లా వ్యాప్తంగా ఈనెల 31లోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రామలింగాలపల్లి గ్రామంలోని కన్యకాపరమేశ్వరి రైస్ మిల్లులో ధాన్యం అన్ లోడింగ్ పనులను పరిశీలించారు. త్వరగా ధాన్యం అన్లోడ్ చేసుకొని తిరిగి లారీలను పంపాలని, టక్ షీట్లను వెంటనే నమోదు చేయాలని, రైతుల ఖాతాలలో డబ్బులు త్వరగా జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపికృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలి

భువనగిరి ప్రభాతవార్త:


కౌంటింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జెండగే మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. బుధవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో జూన్ 4న జరిగే కౌంటింగ్ ప్రక్రియపై మైక్రో అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వారి విధులపై అవగాహన కల్పించడం జరిగింది. కంట్రోల్ యూనిట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పరిశీలనకు మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని, రిజల్టు ప్రక్రియను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని, జనరల్ అబ్జర్వర్‌కు నివేదికలు సమర్పించాలని సూచించారు. జిల్లా స్థాయి ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథ రెడ్డి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా లీడ్ బ్యాంకు అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

## భువనగిరి-చిట్యాల రహదారిపై వాహనాల తనిఖీలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి-చిట్యాల ప్రధాన రహదారిపై ట్రాఫిక్ పోలీసులు బుధవారం ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. 15 నెంబర్ ప్లేట్‌లేని వాహనాలు, 25 హెల్మెట్ లేని వాహనాలు, 30 సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు, మొత్తం డేట్ బై కేసులు నమోదైనట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలకు సరైన పత్రాలు లేకుండా రోడ్ల మీదకి రావద్దని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు.

## రహదారుల వెంట కనువిందు చేసున్న గుల్ మొహర్ వృక్షాలు



కారేపల్లి, మే 29,, ప్రభాతవార్త :

కారేపల్లి మండలంలో మాణిక్యారం నుండి చీమలపాడు వైపు వెళ్లే రహదారిపై గత బిఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం లో భాగంగా నాటిన గుల్ మొహర్ మొక్కలు ఎదిగాయి. నేడు అవి రహదారికి అందం తెచ్చాయి. కొన్ని చోట్ల విరగబూసి, ప్రయాణికులకు ఆహ్వానం పలుకుతున్నాయి. ఈ దారి వెంట వెళ్లే ప్రయాణికులు అందమైన ఆ గుల్ మొహర్ వృక్షాల అందాలను చూస్తూ, ఆహ్లాదకరమైన ప్రయాణ అనుభూతిని పొందుతున్నారు. బుధవారం ఈ దారి వెంట ప్రయాణిస్తున్న కొందరు ప్రయాణికులు మాట్లాడుతూ గుల్ మొహర్ వృక్షాలు కనువిందు చేస్తున్నాయని, ప్రకృతి ఎంతో అందమైనదని ఈ వృక్షాలను చూస్తే తెలుస్తోందన్నారు.

## టెట్ లేకుండా ప్రమోషన్లు బదిలీలు జరపాలి



కారేపల్లి, మే 29, ప్రభాతవార్త :

ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల అనుసరించి టెట్‌తో సంబంధం లేకుండా వెంటనే జరపాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షకార్యదర్శులు జీ. వెంకటేశ్వరరావు, మల్లం హరీష్‌లు డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం కారేపల్లి మండల వనరుల కేంద్రం వద్ద సంఘం పతాకాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరేండ్లుగా ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు లేక తీవ్ర నిరాశతో ఉన్నారన్నారు. పెండిరగ్ డీఏలు, పీఆర్సీ, పీఆర్సీ బకాయిలు, వెంటనే చెల్లించాలని కోరారు. పాఠశాలలో ఖాళీలను డీఎస్సీతో భర్తీ చేసేంతవరకు వాలంటీర్లను నియమించి విద్యార్థుల చదువులకు అటంకం లేకుండా ప్రభుత్వం చూడాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల, మన ఊరు, మన బడి పాఠశాలలో మంజూరైన పనులకు నిధులు విడుదల చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు గ్రామపంచాయతీలతో సంబంధం లేకుండా స్కావెంజర్‌ను నియమించాలని, ఎండ తీవ్రత దృష్ట్యా బడిబాటను వారం రోజులు వాయిదా వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు ఉడుగు సుధాకర్, అన్నా వరపు దమోదర్, దేవరకొండ నాగభూషణం, చాగంటి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, కామల్ల సుందర్, రాచకట్ల మల్లేశ్వరరావు, కే ఇమ్మానియేల్ రాజు, అబ్దుల్ సత్తార్ పాల్గొన్నారు.

## సీనియర్ కరాటే మాస్టర్ ఘన సత్కారం



ఖమ్మం కల్చరల్, మే 29, ప్రభాతవార్త:

సీనియర్ కరాటే మాస్టర్ ఏంఏ గఫూర్ ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్‌లో గెలుపొందిన సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. కుశనో - హ ఓపెన్ ఇన్విటేషనల్ చాంపియన్‌షిప్ మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుంచి 10 మంది మాస్టర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది. 50-60 ఏజ్ గ్రూపులో ఖమ్మం నుండి ఏంఏ గఫూర్ కటా విభాగంలో ఇండియా వర్సెస్ జపాన్ కటా విభాగంలో జపాన్ వారిపై పోటీలలో గెలుపొంది వెండి పథకాన్ని సాధించారు. స్టార్ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే విద్యార్థిని విద్యార్థులు మరియు సీనియర్ స్టూడెంట్ సంతోష్‌కుమార్ తమ గురువును ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్‌లో గెలుపొందినందుకు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రాష్ట్ర అవతరణ వేడుకలపై సమీక్ష



ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త29:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఇల్లందు ఏరియా పరిధిలోని ఏలా నిర్వహించాలనే అంశంపై అన్ని విభాగాల అధికారులతోచర్చించారు. ఈ సందర్భంగ వేడుకల నిర్వహణపై చర్చించారు. ఉదయం జెండా ఆవిష్కరణ, సాయంత్రం జేకే సింగరేణి గ్రౌండ్ నందు సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ వంటకాలు, తెలంగాణ సంప్రదాయనికి అనుగుణంగ స్టాల్స్ ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఇదే విధంగ ఉత్తమ కార్మికులఎంపిక సన్మానం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సింగరేణి కార్మికులు, వారి కుటుంబసభ్యులు, పట్టణ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంత చేయలని విజ్ఞప్తి చేశారు.

## జూన్ 2లోగా రుణమాఫీ చేయాలి




ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త28:

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ. 2లక్షల లోపు రుణాన్ని జూన్ 2వ తేదిలోగా మాఫీ చేయాలని ఎన్డీఅధ్వర్యంలో తహశీల్ధార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగ ఎన్డీ జిల్లా నాయకుడు యదళ్ళపల్లి సత్యం మాట్లాడుతూ, ఇచ్చిన హామీల మేరకు రైతులను అన్ని విధాల అందుకోవాలన్నారు. వానాకా సీజన్ ప్రారంభమైనందున రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగ కల్తీ విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా చూడాల్సి అవసరం ఉందన్నారు. రైతులకు అన్యాయం జరిగితే ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యాక్రమంలో ఎన్డీ నాయకులు రమేష్, శారద, రవి, శ్రీను, వీరయ్యతదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుకు ఆర్థిక చేయూత

ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త28:



ఆనారోగ్యంతో ఖమ్మంలోని ఓ ప్రభుత్వ వైద్యశాలో చిక్సిత పొందుతన్న జర్నలీస్టు తమ్మిసెట్టి వెంకటేశ్వర్లును జిల్లా టీయుడబ్ల్యుజే జిల్లా అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు అకుతోట ఆదినారయణ, చిర్రా రవిలు వైద్యశాలక వెళ్ళి పరామర్శించారు. ఈసందర్భంగ వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితినిఅడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన సతీమణి రమాదేవికి రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇదిఇలా ఉండగ ప్రెస్ ఆకాడమీ మాజీ చైర్మన్‌అల్లం నారయణ, ఇతర నాయకులు అయన ఆరోగ్యపరిస్థితిని అడిగ తెలుసుకున్నారు.

# మెటల్ పోసి వదిలేశారు.!!

### - ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహన దారులు-పూర్తయ్యేదెప్పుడోనని ఎదురు చూస్తున్న వైనం!!





*దమ్మపేట, మే 29 ప్రభాతవార్త:*

దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న చందంగా ఉంది మండలంలోని బిటి రోడ్ల పరిస్థితి. మండలంలోని పలు గ్రామాలకు అనుసంధానం చేస్తూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ రోడ్డు పనులు తూతూ మంత్రంగా ప్రారంభించి గాలికి వదిలేశారు. దీంతో మండలంలోని రోడ్డు పనులు ప్రయాణీకులకు నరక ప్రాయంగా మారాయి. మండల పరిధిలోని గుత్తవారిగూడెంలో కొల్లు శేఖర్ ఇంటి వద్ద నుండి గొల్లగూడెం రహదారి వరకూ, మల్కారంలో కునుసోత్ లలిత కుమారి తోట దగ్గర నుండి రావుల శ్రీను ఇంటి వరకూ, మల్లారం కాలనీ వద్ద కోర్టు దగ్గర ఆర్అండ్‌బి రోడ్డు నుండి మల్లారం కాలనీ వరకూ బిటి రోడ్లు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరి కాగా కాం ట్రాక్టర్ సదరు రోడ్డు పనులను టెండర్ దక్కించుకొని హుటాహుటీన పనులు ప్రారంభించారు. ఈక్రమంలో గుత్తేదారుడు ఈ రోడ్లపై మెటల్ పోసి వదిలేశారు. మెటల్ పోసి రోజులు గడుస్తున్నా తారు పోయక పోవడంతో వాహన దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మెటల్‌పై వాహనాలు నడప లేక ఉన్న రోడ్డు కూడా పాడు చేశారని పలువురు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా నిర్ణీత నిబంధనల మేరకు బిటి రోడ్డు పనులు జరగాల్సి ఉండగా అధికారుల అండదండలో మరి ఏమో తెలియదు కాని ఇష్టారాజ్యంగా మెటల్ పోసి ట్రాక్టర్ వస్తే ఆటో వెళ్ళ లేని పరిస్థితి నెలకొంది. దీంతో ఈ రహదారిపై ప్రయాణీకులకు నిత్యం నరక ప్రాయంగా మారింది. కాంట్రాక్టర్‌ను అడిగేవారు లేక పోవడంతో సదరు కాంట్రాక్టర్ రోడ్లను వంకర టింకరగా చాలా ఆద్వానంగా పోస్తున్నారని తీవ్రంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల చెదురు మదురు కురిసిన వర్షాలకు రోడ్డుపై పోసిన మెటల్ సైతం కొన్ని చోట్ల కొట్టుకుపోవడం, మరికొన్ని చోట్ల గుంతలు పడటం గమనార్హం. అధికారుల అండదండలు పుష్కలంగా ఉండటంతో కాంట్రాక్టర్ ఆడిందే ఆట పాడిందే పాటగా ఉందని పలువురు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు ఎక్కడ ఉన్నారు. ఈ రోడ్డు పనులు ఎప్పుడు పూర్తవుతాయంటూ ప్రజలు అడుగుతున్నారు. నెలలు గడుస్తున్నా రోడ్లు పూర్తి కాక పోవడం ఏమిటని, జరిగిన పనుల్లో కూడా ఇంత నాసిరకమా అని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనం అభివృద్ధికి ఉపయోగ పడేలా చూడాలని, ఈ రోడ్లపై వెళ్ళాలంటే వ్యయ ప్రయాసలకు గురి కావల్సి వస్తుందని వెంటనే సంబంధిత అధికారులు ఈ రోడ్లను పునరుద్ధరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

### అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే-ఆర్‌టిసి బస్టాండ్ తనిఖీ





*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. మండలంలోని జమ్మిగూడెంలో ఓ చిన్నారిని ఆశీర్వదించగా వేదాంతపురంలో అనారోగ్యంతో బాధపడుతున్న చికిత్స పొందిన వ్యక్తిని పరామర్శించారు. అనంతరం ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన మండలంలోని కన్నాయిగూడెం పంచాయతీ గోపన్నగూడెం గ్రామానికి చెందిన కబడి గంగరాజును జారె పరామర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తరపున పక్కా ఇల్లు మంజూరి అయ్యేలా చూస్తానని అన్నారు. గ్రామంలో పర్యటించి పలువురితో మాట్లాడి గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అశ్వారావుపేట ఆర్‌టిసి బస్టాండ్‌ను ఎమ్మెల్యే జారె సందర్శించారు. ప్రయాణీకులతో మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంగణంలో సౌకర్యాలు, పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉచిత ఆర్‌టిసి సౌకర్యం గురించి మహిళతో మాట్లాడారు. అనంతరం ఆర్‌టిసి యాజమాన్యంతో మాట్లాడి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, రాంబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర సందర్శన





*అశ్వారావుపేట రూరల్, పభాతవార్త:*

స్థానిక వ్యవసాయ కళాశాలలోని ద్వితియ సంవత్సర విద్యార్థులు బుధవారం క్షేత్రసందర్శన చేయడం జరిగింది. వ్యవసాయ ఆధారిత క్షేత్ర సందర్శనలో ఆగంగా సేద్య విభాగంలోని జన్యు మరియు వృక్ష ప్రజననలో భాగంగా డాక్టర్ కె నాగాంజలి, డాక్టర్ పి ఝాన్సీ రాణిల ఆధ్వర్యంలో కల్లూరిలోని కాకతీయ సిమెంట్, షుగర్ ఇండస్ట్రీస్‌లను, గంగారంలోని కేశవ సీడ్స్ ప్రోసెసింగ్ యూనిట్‌ల వద్దకు విద్యార్థిని, విద్యార్థులను తీసుకువెళ్ళారు. విద్యార్థులు పుస్తకాల్లో చదవడం మరియు వాటి గురించి క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం ద్వారా వారిలో ఔత్సాహికతను పెంచుతుందన్నారు. కాకతీయ షుగర్ ఇండ్రస్టీస్‌లో చెరుకు గడల నుండి చెక్కర తయారీ, దాని నుండి వచ్చే ముడి సరుకులు, బాగాస్సే, మెలాస్సెస్, ఫిల్టర్ మెట్ వాటిని వేరు చేసి ఎలా మరలా ఉపయోగించుకుంటున్నారో వివరించారు. విద్యార్థులు క్షేత్రస్థాయిలో పరిశ్రమల పనితీరు, కష్టనష్టాలను గురించి కన్నారావు వివరించారు. అనంతరం గంగారంలోని కేశవ సీడ్స్ యూనిట్‌ను సందర్శించి విత్తన ప్రోసెసింగ్ విధానాలను తెలుసుకున్నారు. విత్తన నమూనాలు, ప్యాకింగ్, లేబులింగ్ చేసే విధానాన్ని కూడా వివరించారు. ఈ క్షేత్ర సందర్శనలో షేక్ అస్లామ్, డాక్టర్ కె శిరీష, కుమారి చరిత, ఎఇఓ ఆశాజ్యోతి, వ్యవసాయ కళాశాల రెండవ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

### జాతీయ స్థాయిలో అథ్లెట్లు పతకాలు సాధించాలి



*దమ్మపేట,ఏజెన్సీ,మే,29,ప్రభాతవార్త*

;భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్వర్యంలో దమ్మపేట తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెంటల్ స్కూలుగ్రౌండ్‌లో జరుగుతున్న జిల్లా అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్‌ను కళాశాల ప్రిన్సిపాల్ బి.జాను నాయక్,జడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు,వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు ఒలంపిక్ జండా ఊపి పరుగుపందెం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన క్రిడాకారులను అభినంధించారు.రాష్ట్ర,జాతీయ స్థాయిలో పధకాలు సాధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలపాలని తెలిపారు.జిల్లా అథ్లెటిక్ కోచ్ పి.నాగేందర్ అధ్వర్యంలో జరిగిన ఈ పోటిలకు అథ్లెటిక్ కోచ్‌లు,జె.కృష్ణ,జె.గిరి ప్రసాద్,సారపాక ఐటిసి స్కూల్ పిడి దుర్గరావు,ట్రైబల్ వెల్ఫేర్ పిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి సుమారు 120 మంది అథ్లెట్లు పాల్గొన్నారని ఇందులో ప్రతిభ చూపిన 30 మందిని జూన్ 6 తేదిన హనుమకొండలో జరగనున్న రాష్ట్ర అథ్లెటిక్ పోటిలకు పంపుతామని తెలిపారు.

### రాచూరుపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, మే 29 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం దమ్మపేట మండల పరిధిలోని రాచూరుపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామాన్ని సందర్శించిన ఆయన పలువురు గ్రామస్థులతో మాట్లాడి వారి యొక్క సమస్యలు తెలుసుకున్నారు. అదే విధంగా కొన్ని సమస్యలపై అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని కలుసుకున్న జారె వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్యం కోసం తనను సంప్రదించాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమైనా సమస్యలు ఉంటే సంప్రదించాలని అన్నారు.

### అక్రమంగా తరలిస్తుండగా 15 మూగజీవాలు మృతి

*మఠంపల్లి మే 29 ప్రభాతవార్త*

భారతదేశంలో హిందువులు గోవును అనునిత్యం ఆరాధిస్తుంటారు. గోవులను రక్షించడం అంటే పరమాత్ముడిని పూజించడమే అని శాస్త్రాలు చెపుతున్నాయి. గోవులను అక్రమంగా తరలించడం, గోవధ నిషేధించినప్పటికీ ప్రతిరోజు ఏదో ఒక రూపంలో మూగజీవాలను కబేళాలకు తరలించి వాటిని వధిస్తున్నారు. ఎన్ని కఠినమైనచట్టాలు తీసుకువచ్చినా అక్రమార్కులు పోలీసులు, అధికారుల కంటపడకుండా అక్రమ మార్గంలో మూగ జీవాలను కబేళాలకు తరలించి వధిస్తున్నారు. సూర్యాపేటజిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి ఆం ధ్రా, తెలంగాణ సరిహదు ప్రాంతం పోలీసులు ఇక్కడ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి అక్రమరవాణాను అరికట్టేందుకు అనునిత ్యంవాహనాలను తనిఖీ చేస్తుంటారు. పోలీసులు కళ్లు కప్పి గోవులను తరలించేందుకు ఇద్దరు వ్యక్తులు 26 గోవులను ఒక కంటెయినర్‌లో గాలి అడకుండా బంధించి చెక్ పోస్ట్ వద్ద నుండి వాహనాన్ని తరలించేందుకు ప్రయత ్నం చేయగా అనుమానం వచ్చిన పోలీసులు కంటెయినర్‌ను ఆపి లోపల చూడగా మూగజీవాలు ఒక దానిపై ఒకటి పడి ఊపిరాడకుండా ఉనా ్నయి. దీనిలో 15 గోవులు మృతి చెంది ఉండగా, కొన్ని గోవులు కాళ్లు విరిగి, దెబ్బలు తగిలి ఉన్నాయి. వెంటనే మఠంపల్లిఎస్ఐకు సమాచారం అందించడంతో హుటాహుటిన చెక్ పోస్ట్ వద్దకు చేరుకొని నిందితులను, వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. చనిపోయిన 15 గోవులకు పశువైద్యాధికారి ద్వారా పోస్ట్‌మార్టం నిర్వహించి గాయపడిన గోవులకు చికిత్స అందిస్తున్నారు. బతికి ఉన్న 9 ఎద్దులను నల్లగొండ గోశాలకు తరలించారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ముగ్గురుని హతమార్చి

# రోడ్డు ప్రమాదంగా చిత్రీకరిస్తారా..!!

- పథకం ప్రకారమే యాక్సిడెంట్ చేశారని ఆరోపణలు - పక్కా ప్లాన్‌తోనే భర్త ప్రవీణ్ ఘాతుకానికి పాల్పడ్డారు
- ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పెద్ద ఎత్తున ఆందోళన - బావోజి తండా, రంగాపురం వాసులు నిరసన
- పోస్టుమార్టం నివేదిక వస్తే తేలుస్తాం - హత్య ప్రమాదమా నిర్ధారించని పోలీసులు



### - శవ పంచనామా అనంతరం తరలింపు

*రఘునాథపాలెం, మే 29, ప్రభాతవార్త:* పథకం ప్రకారమే పక్కా ప్లాన్‌తో తల్లితో సహా ఇద్దరు ముక్కుపచ్చలారని చిన్నారులను పొట్టన పెట్టుకున్నారని రోడ్డు ప్రమాదంగా చిత్రికరించి ముగ్గురు మృతికి కారకుడైనా భర్తను కూడా వారితో పాటే తమకు పట్టిస్తే సమాధి చేస్తామని రెండు గ్రామాలకు చెందిన గిరిజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఖమ్మం నగరంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు నిరసనలతో ఆ ప్రాంతమంతా అట్టుడికిపోయిన సారంశ వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా



రఘునాథపాలెం మండలం బావోజితండాకు చెందిన బోడ ప్రవీణ్ భర్త హైద్రాబాద్‌లో ఫిజియోథెరపి వైద్యుడిగా వృత్తిలో స్థిరపడినట్లు సమాచారం. ఇటీవలనే స్వగ్రామం బావోజితండాకు చేరుకున్న భార్య బోడ కుమారి 28, కుమారుడు కృషిక 5, కృతిక 3 కుటుంబ సభ్యులతో కలిసి తన సొంత వాహనం నడుపుకుంటూ ఖమ్మం చేరుకున్నాడు. మంగళవారం రాత్రి మంచుకొండ నుండి హర్యాతండాకు బయలుదేరాడు. గ్రామం నుంచి బయటకు వెళ్లిన కొద్దిసేపటికి కారు చెట్టును డీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కారు నడుపుతున్న యజమాని ప్రమీల కూడా స్వల్ప గాయలు అయిన విషయం తెలిసిందే. రాత్రి పొద్దుపోవటంతో మృతదేహాలను ఖమ్మంలోని ప్రభుత్వ మార్చురికి తరలించారు. ఈ సమాచారాన్ని మృతుల తల్లిదండ్రులు, ప్రమాదంలో గాయపడ్డ డాక్టర్ ప్రవీణ్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే ఏన్కూరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు హరిసింగ్, పద్మ తన కుటుంబ సభ్యులతో కలిసి కుమార్తె ఇరువురు పిల్లలు మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులు స్వీకరించిన పోలీసులు మృతదేహాలు ఉంచిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చుట్టుముట్టి పోస్టుమార్టం చేయకుండా చాలాసేపు అడ్డుకున్నారు. మృతి చెందిన వారితో పాటు బ్రతికి ఉన్న డాక్టర్ ప్రవీణ్ కూడా తమకు అప్పగించాలని పట్టుబట్టి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రుతంగా మారడంతో పోలీసులు పెద్ద ఎత్తున తరలివచ్చి అక్కడ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆందోళనలు చేపట్టిన కుటుంబసభ్యులు బీష్మించుకుని కూర్చున్నారు. ఎట్టి పరిస్తితుల్లో పోస్టుమార్టం చేయడానికి వీల్లేదని వాస్తవ పరిస్థితులు తమకు తెలియజేయాలని తల్లిదండ్రులు పట్టుబట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గురును హతమార్చి రోడ్డు ప్రమాదంగా చిత్రికరిస్తారంటూ మండిపడ్డారు. పథకం ప్రకారమే యాక్సిడెంట్ చేశారని స్వల్పగాయాలైన డాక్టర్ ప్రవీణ్‌ను ఎక్కడ



దాచిపెట్టారని కట్టలు తెంచుకొని ఆసుపత్రి వద్ద గుమ్మికూడి ఆర్తనాధాలతో అగ్గిమీద గుగ్గిళం అయ్యారు. ఎట్టకేలకు కుటుంబసభ్యులకు నచ్చజెప్పి సాయంత్రం శవ పంచనామా నిర్వహించి మృతదేహాలకు పోస్టుమార్టం చేశారు. కట్టుకున్న కముడే కాలయముడు అయ్యాడని కన్నప్రేగును సైతం కడతేర్చారని అతనిని కూడా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇది ఇలా ఉండగా రఘునాధపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి ప్రభాతవార్తతో మాట్లాడుతూ పోస్టుమార్టం నివేదిక అనంతరం హత్య, ప్రమాదమా నిర్ధారించి తేలుస్తామని వివరించారు. ఎస్సై పోగుల సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ పహారా మద్య మృతదేహాలను రఘునాధపాలెం మండలంలోని మారుమూల బావోజితండాకు తరలించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

***- కేరళ యువతితో వివాహేతర సంబంధం***
***- తల్లిదండ్రులు హరిసింగ్, పద్మ***

ఏన్కూరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన హరిసింగ్, పద్మ దంపతుల కుమార్తెకు 2017లో రఘునాధపాలెం మండలం బావోజితండాకు చెందిన బోడ ప్రవీణ్‌తో వివాహం జరిగింది. వివాహ సమయంలో సుమారు 20లక్షలు కట్నంగానే ముట్టజెప్పామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్, కుమారికి ఇద్దరు కుమార్తెలని వివరించారు. కుమారుడు పుట్టలేదని ప్రవీణ్ అసంతృప్తితో ఉన్నట్లు మృతురాలి తల్లిదండ్రులు పేర్కొన్నారు. కేరళకు చెందిన ఓ యువతితో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని ఈ సంబంధంతోటే రోడ్డు ప్రమాదం చిత్రికరించి తమ కుమార్తె ఇద్దరు చిన్నారులు మృతికి కారకుడయ్యాడని ఆరోపించారు. ఏడాది కాలంగా దంపతుల మద్య వివాదం తీవ్రమైంది. ఇటీవల ఆ యువతితో డాక్టర్ ప్రవీణ్ కేరళ వెళ్లి అక్కడ నుంచి 20రోజుల క్రితం హైద్రాబాద్ చేరుకున్నట్లు సమాచారం. 10రోజుల క్రితం కుమారి ఇద్దరు పిల్లలతో హైద్రాబాద్ నుంచి బావోజి తండాకు చేరుకుంది. ఇదే సందర్బంలో వివాహం జరిగి 25న వార్షికోత్సవ సందర్భంగా కేక్ తెమ్మన్న ప్రవీణ్ తీసుకురాలేదని హరిసింగ్ పద్మ



ఆరోపించారు. ఈ క్రమంలోనే భార్య భర్తల మద్య ఏర్పడిన కుటుంబ ఘర్షణ నేపథ్యం వివాదం వారి ముగ్గురు మరణనానికి కారణమయ్యాడని పేర్కొన్నారు. మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమారి, పిల్లల శరీరంపై ఎక్కడ కూడా గాయాలు లేకపోవడంతో తల్లిదండ్రులు, బందువులు, కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన సమయంలో అంబులెన్స్‌లో తీసుకువస్తున్న తరుణంలో డాక్టర్ ప్రవీణ్ కూడా మరో వాహనంలో ఎందుకు తరలించారని కుటుంబసభ్యులు ఆసహనం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద ఘటనపై ఖమ్మం నియోజకవర్గం ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చరవాణి ద్వారా గ్రామస్థులకు ఫోన్ చేసి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

*గుండాల ప్రభాతవార్త:* పాఠశాల నూతన విద్యాసంవత్సరంలో బడిబాట కార్యక్రమం ప్రారంభించడానికి ముందే గుండాల మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లోని పనులను వేగవంతం చేసి సత్వరమే పూర్తి చేయాలని మండల ఎంపీడీవో దేవికా కోరారు. బుధవారం బండకొత్తపల్లి, వస్తా కొండూర్, పెద్ద పడిశాల, తుర్కలషాపురం, వంగాల, పాచిల్ల బడులలో జరుగుతున్న పనులను ఎంపీడీవో పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు.

## అవినీతి పరుల సింహ స్వప్నం రమేష్

### అక్రమాలకు చాకచక్యంగా చెక్‌పెడుతూ...
### ప్రభుత్వ శాఖల్లో అవినీతిపై వేట
### వరుస దాడులతో కితాబు
### డిజి ఆనంద్ ప్రశంసాపత్రం



*క్రైం ఖమ్మం, మే 29, ప్రభాతవార్త:* అవినీతి పరులకు సింహాస్వప్నంగా నిలుస్తూ ప్రభుత్వ ఉద్యోగుల అవినీతిలో వెంటాడుతూ వరుస దాడులతో ఊపిరి సలుపుకోకుండా ఇప్పటి వరకు పెద్ద ఎత్తున వివిధ శాఖల్లో పనిచేస్తూ లంచం తీసుకుంటూ దొరికిపోయిన వారిని పట్టుకొని కేసులు నమోదు చేసి ఆదర్శంగా నిలిచిన ఖమ్మం ఏసిపి డిఎస్‌పి వై రమేష్ ప్రతిభకు నిదర్శనంగా నిలిచారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఏసిబి డిజి సివి ఆనంద్ చేతుల మీదుగా బుధవారం ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లంచం చిన్నదైనా పెద్దదైనా ప్రభుత్వంతో పాటు ప్రైవేటు శాఖల్లో కూడా ఇటీవల కాలంలో తరుచూ దాడులు నిర్వహించి పెద్ద పెద్ద తిమింగాలు కాకుండా చిన్న చేపలు సైతం అవినీతి నిరోదక శాఖకు చెప్పుకునే విధంగా ఏసిబి ఏసిపి రమేష్ రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారుల దగ్గర మంచి పేరు ప్రతిష్టలతో పాటు పనితీరుకు అద్దంపడుతూ ప్రశంసా పత్రాలు అందుకోవడం అరుదైన అవకాశమని పలువురు అభినందించారు.

## జిల్లాలో పత్తి విత్తనాల కొరత లేదు

### రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
### జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



*ఖమ్మం, మే 29, ప్రభాతవార్త:* జిల్లాలో పచ్చిరొట్టె,పత్తి విత్తనాలకు ఎలాంటి కొరత లేదని కావాల్సినంత అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నుండి జిల్లాకు 21276క్వింటాళ్ల పచ్చిరొట్టె విత్తనం కేటాయింపులు జరిగి జిల్లాకు 14067 క్వింటాళ్ల విత్తనం చేరుకుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు 8908 క్వింటాళ్ల విత్తనం చేరుకుందని ఆయన అన్నారు. ఇప్పటి వరకు 8908 క్వింటాళ్ల పచ్చిరొట్టె విత్తనం అమ్మకం జరగగా ఇంకనూ 5159 క్వింటాళ్ల విత్తనం అందుబాటులో ఉందని, అదే కాకుండా ఇంకా విత్తనాలు వస్తాయని ఆయన తెలిపారు. జిల్లాలో వర్షాకాలంలో 201834 ఎకరాల్లో పత్తి పంటసాగు అంచనా ఉన్నదని ఒక ఎకరాకు 2 ప్యాకెట్ల చొప్పున పత్తి విత్తనాలు అవసరం అవుతాయని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటికే 449347 ప్యాకెట్ల పత్తి విత్తనాల అమ్మకం జరిగినట్లు ఆయన అన్నారు. కావున రైతులు విత్తనాల విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని,కావాల్సిన దానికి అదనంగా విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, రైతులు ప్రశాంతంగా విత్తనాలు కొనుక్కోవచ్చని కలెక్టర్ అన్నారు.

## మైక్రో ఫైనాన్స్ సిబ్బందిపై చర్యలు తీసుకోండి



*పెనుబల్లి, మే 29, ప్రభాతవార్త*

మైక్రో ఫైనాన్స్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని ఉప్పలచెలక గ్రామానికి చెందిన భూషీరాణి అనే వివాహిత మహిళ బుధవారం వియం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. నెలసరి వాయిదా చెల్లించడం ఆలస్యం కావడంతో మంగళవారం రాత్రి సమయంలో ఇంటికి వచ్చి ఇంట్లో నుండి వెళ్ళిపోవాలని మైక్రో ఫైనాన్స్ సిబ్బంది దుర్భషలాడారని ఫిర్యాదులో పేర్కొంది. మైక్రో ఫైనాన్స్ వేధింపులు తట్టుకోలేకే పోలీస్‌లను ఆశ్రయించానని, సదరు మైక్రో ఫైనాన్స్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.

## లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం





*తల్లాడ, మే 29, ప్రభాతవార్త*

ఆవును తోలుకుని మిట్టపల్లి వెళుతున్న ఓ వ్యక్తిని వెనుక నుండి లారీ ఢీకొనడంతో రైతు అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్సై బి. కొండలరావు కథనం ప్రకారం.. మండల పరిధిలోని అంజనాపురంకు చెందిన అనుమోలు రాజా (54) బుధవారం ఉదయం అంజనాపురం నుండి ఆవును తీసుకుని రాష్ట్రీయ రహదారి గుండా మిట్టపల్లి వెళ్తుండగా మార్గమధ్యంలో ఏపి 27 టియు 3889 నెంబరుగల లారీ అతి వేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ రాజాను ఢీకొనడంతో ఆయన క్రింద పడగా పాదాలపై నుండి లారీ వెళ్ళడంతో పాదాలు నుజ్జునుజ్జయి రాజా అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై మృతుడి కుమారుడు వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు ఎస్సై బి. కొండలరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అంజనాపురంలో విషాదం....

అంజనాపురం గ్రామానికి చెందిన అనుమోలు రాజా రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా పేరున్న రాజా మరణంతో మాజీ సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్‌రావు, ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్‌రావు సంతాపం తెలిపారు.

## వాలీబాల్ ప్లేయర్ నరేష్ మృతికి సంతాపం



*తల్లాడ, మే 29, ప్రభాతవార్త*

తల్లాడకు చెందిన వాలీబాల్ ఆటగాడు గరిడేపల్లి నరేష్ బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా వాలీబాల్ సీనియర్ ఆటగాళ్ళు గోపాల్‌రెడ్డి, షేక్ మెహరాజ్, తంబి, సంపత్, వినోద్, కృష్ణ, అజయ్, దాదా తదితరులు ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. క్రీడాకారుడిగా నరేష్ జిల్లాలో అనేక పోటీలలో గెలుపొంది ప్రజల మన్ననలను పొందారని గుర్తు చేశారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన



*కల్లూరు, మే 29, ప్రభాతవార్త*

కల్లూరు ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని మండల పరిధిలోని పెద్దకోరుకొండి, ఎర్రబోయినపల్లి, చంద్రుపట్ల, ముచ్చారం తదితర గ్రామాల్లో బుధవారం రుతు పరిశుభ్రత, రుతు క్రమ పద్దతులు, మహిళలకు వస్తున్న, వచ్చే వ్యాధులపై, కిశోర బాలికలకు వైద్యురాలు తబస్సుమ్ ఆధ్వర్యంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు చిట్టెమ్మ, కృష్ణవేణి, కృష్ణకుమారి, సునీత, మణెమ్మ, నాగమణి, పర్యవేక్షకులు శ్రీకర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలి



*తల్లాడ, మే 29, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లాలో ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని కోరుతూ ఎస్‌ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోటా ప్రేమకుమార్ ఆధ్వర్యంలో బుధవారం తల్లాడ తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్మిషన్ లేకుండా పాఠశాలలు నడుపుతూ, అధిక ఫీజులు వసూలు చేయడం వలన సామాన్య, పేద తరగతి పిల్లల చదువు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ వైరా డివిజన్ అధ్యక్షులు పుప్పాల నాగరాజు, ఉపాధ్యక్షులు వేమూరి అజయ్, పానుగంటి హేమంత్, కమిటి సభ్యులు, గణేష్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి



*తల్లాడ, మే 29, ప్రభాతవార్త*

రైతుల ఆశను ఆసరగా చేసుకుని కొంత మంది దళారులు నకిలీ విత్తనాలను గ్రామాల్లో రైతులను మోసపూరిత మాయ మాటలతో అధిక దిగుబడులు వస్తాయని అమ్మే ప్రయత్నం చేస్తున్నారని అటువంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో శీలం సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాల దందా కొనసాగిస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకురావాలని, నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు సంబంధిత కంపెనీల నుండి వారి ఆస్తులను జప్తు చేసి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాతా భాస్కరరావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, షేక్ నన్నేసాహెబ్, రాజబోయిన సైదులు, ముచ్చింతల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలి



*పెనుబల్లి, మే 29, ప్రభాతవార్త*

రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఉల్లోజు నరసింహారావు, ఎస్సై కె. వెంకటేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పెనుబల్లిలో గల రైతు వేదికలో ఏర్పాటు చేసిన డీలర్ల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు ఉల్లోజు నరసింహారావు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయడం, తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలన్నారు. అన్ని రకాల కాటన్ వంగడాలు మంచివేనని, ప్రత్తి వంగడం యొక్క సరైన భూసార నేలల్లో వేసినప్పుడు అలాగే, సరైన యాజమాన్య పద్ధతులు పాటించినప్పుడు ఆ వంగడం నుంచి ఆశించినంత దిగుబడి వస్తుందని, అంతే కాని ఫలానా వంగడమే మంచిది అనే అపోహలు పెట్టుకోవద్దన్నారు. అన్ని రకాల కాటన్ వంగడాలు మంచివేనని, రాత్రి వేళల్లో ఇండ్ల వద్దకే తక్కువ ధరకు ఇస్తామని వస్తే వెంటనే వ్యవసాయ శాఖకు సమాచారం అందిస్తే పోలీస్ వారి సహకారంతో అలాంటి వారిని పట్టుకుని శిక్ష పడేలా చేయవచ్చన్నారు. డీలర్లు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎస్సై మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలని, రైతు క్షేమంగా ఉంటేనే మనమంతా క్షేమంగా ఉంటామని తెలిపారు. రాత్రి వేళల్లో గుడ్డ సంచుల్లో విత్తనాలు తెచ్చే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వారు వస్తే వ్యవసాయ శాఖవారికి సమాచారం ఇచ్చి రైతులను అలాంటి మోసగాళ్ళ బారిన పడకుండా కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి ప్రసాదరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల డీలర్లు పాల్గొన్నారు.

## పోచారంలో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణి



*కల్లూరు, మే 29, ప్రభాతవార్త*

ఖరీఫ్ కాలం ఆసన్నం కావడంతో సారవంతమైన నేల కొరకై పచ్చిరొట్ట విత్తనాలు, జీలుగులు తీసుకెళ్ళేందుకు రైతులు భారీగా క్యూ కడుతున్నారు. బుధవారం మండల పరిధిలోని పోచారం సొసైటి రైతులు ఉదయం నుండే ఎండను సైతం లెక్కచేయకుండా విత్తనాల కోసం బారులు తీరారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రూప మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాల యొక్క ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోచారం సొసైటి సీఈఓ అంజయ్య, ఎఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మతతత్వ విధానాలపై నిరంతర పోరాటాలు

## సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంత రావు



*కామేపల్లి, మే 29 ప్రభాతవార్త:*
దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ అవలంభిస్తున్న మతతత్వ విధానాలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత రావు అన్నారు. బుధవారం కామేపల్లి మండలం సాతానిగూడెంలో సిపిఐ నాయకురాలు చంద్ర శాంతమ్మ దశ దిన కర్మలు ముచ్చర్ల లక్ష్మీ ఫంక్షన్ హాల్లో జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన హేమంతరావు అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలోని అన్ని ప్రభుత్వ రంగాలను కాషాయికరణ చేయడానికి మోడీ ప్రభుత్వం పూనుకుందని ఆరోపించారు. రాష్ట్రంలో అంతులేని అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా బీఆర్ఎస్ నేతలు మారారని అన్నారు. మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నేతలు అప్పుల కుప్పగా మార్చారని ఆయన ఆరోపించారు. ప్రజాధనాన్ని దోచుకోని అవినీతికి పాల్పడ్డ బీఆర్ఎస్ నేతల పైవిచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన బాగుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తమ పార్టీ మద్దతు ఇచ్చిందని కానీ ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటే ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల మౌలిక అవసరాలను తీర్చడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు ఎర్ర బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతా దేవి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, మండల సహాయ కార్యదర్శులు సతాకోటి సత్యనారాయణ, సిరిపురపు ప్రభాకర్, బండి శ్రీను, వంకాయలపాటిప్రసాద్ పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల పట్ల రైతులు తస్మాత్ జాగ్రత్త

న- లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి న- డీలర్ల నుండి విధిగా రసీదులను తీసుకోవాలి

## న- ఏడిఏ శ్రీనివాసరావు, ఏవో తారా దేవి





*కామేపల్లి, మే 29 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు, ఏవో బి. తారాదేవి కోరారు. రైతులు నకిలీ విత్తనాలను కొని మోసపోవదని తప్పనిసరిగా తెలంగాణ ప్రభుత్వం వారిచే లైసెన్స్ జారీ చేయబడిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి తగిన రసీదులు తీసుకోవాలని అవగాహన కల్పించారు. విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని విత్తన ప్యాకెట్ల మీద ఉన్న లేబుల్ వివరాలు తయారీ తేదీ, ముగింపు తేదీ, లాట్ నంబర్ వివరాలను చూసి కొనుగోలు చేసుకోవాలని, అడ్వాన్స్ బుకింగ్ ల కోసమని గ్రామాల్లో తిరుగుతూ ప్రలోభాలకు గురి చేసే అపరిచిత వ్యక్తుల నుంచి ఎటువంటి విత్తనాలను కొనుగోలు చేయరాదని, మిరప విత్తనాల లో వైరస్ ను తట్టుకునే రకాలు మూడు సంవత్సరాల పంట కాలం ఉన్న రకాలకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేనందున అవి అమ్మే వారి పట్ల తగిన జాగ్రత్తలను పాటించాలని, బిటి 3 హెర్బిసైట్ టోలరెంట్ పత్తి విత్తనాలను అపరిచిత వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి మోసపోవద్దని, అలాంటివి సాగు చేయడం నేరం అని అవగాహన కల్పించడం అయినది. ఈ అవగాహన కార్యక్రమంలో విస్తరణాధికారి జి. ఉష, రైతులు నునావత్ వీరన్న, అజ్మీరా శంకర్, కాకర్ల వెంకటేశ్వర్లు, శతకోటి వీర చంద్రరావు, తీర్థాల చిదంబరం, తూము వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి లో విజయవంతంగా ముగిసిన ఆధ్యాత్మిక శిబిరం





## సాంప్రదాయబద్ధంగా శాంతి ర్యాలీ

*కామేపల్లి, మే 29 ప్రభాతవార్త:*
సి ఎస్ ఐ సెయింట్ పాల్స్ చర్చి కామేపల్లి పాస్టేట్ లో మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక శిబిరం చిన్న పిల్లల కొరకు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు బుధవారం శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. నేటి బాలలే రేపటి పౌరులు కనుక వారిని చక్కని మార్గంలో నడిపించడానికే ఈ ఆధ్యాత్మిక శిబిరం ఏర్పాటు చేసినట్లు పాస్టేట్ చైర్మన్ రెవ వి. ప్రతాప్ అన్నారు. ఈ ర్యాలీలో కమిటీ సభ్యులు, యూత్ ప్రతినిధులు, సీబీసీ ప్రోగ్రాం కన్వీనర్, సండే స్కూల్ టీచర్స్, పిల్లలు ఉత్సహంగా పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా రజక సెల్ కన్వీనర్‌గా బాలకిషన్

*భువనగిరి రూరల్, ప్రభాతవార్త:*
భారతీయ జనతా పార్టీ ఓబీసి మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా రజక సెల్ కన్వీనర్‌గా మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన కొత్తపల్లి బాలకిషన్‌ని నియమిస్తూ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దుర్గాపతి లక్ష్మీనారాయణ గౌడ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందన్నారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, పొత్తంశెట్టి రవీందర్, గూడూరు నారాయణరెడ్డి, బూర నర్సయ్య గౌడ్, పివి శ్యాంసుందర్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# 50మంది దివ్యాంగులు, నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



*నేలకొండపల్లి, మే 29 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, స్దానిక వర్తక సంఘం అధ్యక్షుడు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కార్యదర్శి రేగూరి హనుమంతరావు జన్మదినోత్సవంను పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి లోని శ్రీవాసవి భవన్ నందు మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘం, మండల వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో 50 మంది చెవిటి, మూగ దివ్యాంగులు, నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు. అలాగే, వారందరితో కల్సి సహపంక్తి భోజనం చేసారు.



పుట్టినరోజు జరుపుకుంటున్న రేగూరి హనుమంతరావుకు వారందరు నిండు మనస్సుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆఫీసర్స్ గెల్లా జగన్‌మోహన్‌రావు, యర్రం సుజాత, ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ గుమ్మడివల్లి శ్రీనివాస్, కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి, కోశాధికారి మాశెట్టి వరప్రసాద్, ఆర్యవైశ్య స ంఘం బాధ్యులు కొత్త రమేష్, కొత్త వేణుబాబు, దోసపాటి చంద్రశేఖర్, తెల్లాకుల అశోక్, జిల్లా ఆఫీసర్స్, కొరట్లగూడెం, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్‌లు రేగూరి వాసవి, దోసపాటి కల్పన, వాసవి క్లబ్స్ ప్రతినిధులు కొత్త కరుణ, జివిరమణగుప్తా, వల్లభు పరిమళ, అత్తులూరి నాగలక్ష్మీ, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని విత్తనాలు ,పురుగుమందులను విక్రయిస్తే డీలర్లపై కఠిన చర్యలు

*కామేపల్లి, మే 29 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం ముచ్చర్ల రైతు వేదికలో విత్తన, ఎరువులు, పురుగు మందుల డీలర్లకు నకిలీ విత్తనాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీలర్లు తప్పనిసరిగా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకు విక్రయించాలని, స్టాకు బోర్డును ప్రదర్శించాలని స్టాక్ బుక్ లో స్టాక్ ఎంట్రీ చేయాలని, రైతులకు రసీదులను ఇవ్వాలని, రైతులకు రోజు వారి విత్తనాలు అమ్మిన సమాచారాన్ని ఫార్మర్ వైస్ సేల్స్ సీడ్ పర్టిక్యులర్ రిజిస్టర్ లో నమోదు చేయాలని అవగాహన కల్పించారు. ఎవరైనా నాణ్యత లేని విత్తనాలు ఎరువులు, పురుగు మందులు అమ్మితే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ. శ్రీనివాసరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి, వ్యవసాయ విస్తరణ అధికారి జి. ఉష, డీలర్లు గంగారపు నాగేశ్వరరావు, గట్టి కొప్పుల నారాయణ రెడ్డి, నాగి రెడ్డి, భూక్యా శ్రీను, బాలాజీ, అంబటిపూడి హరీష్, సపావత్ చందర్, బసవయ్య, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలి

## కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి వి.పి.గౌతమ్



ఖమ్మం, మే 29, ప్రభాతవార్త:

లోక్‌సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి.గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో లోక్‌సభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4న ఉదయం 8గంటలకు ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల నందు ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం ఆసెంబ్లీ సెగ్మెంట్‌లకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు సిబ్బంది నిబందనలను గుర్తుంచుకోవాలని ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, కౌంటింగ్ హాల్లో అధికారులు, సిబ్బంది మౌనంగా ఉండాలని, ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికి ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికి సెల్‌ఫోన్ అనుమతి లేదని, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు.

కౌంటింగ్ కేంద్రానికి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గుర్తింపుకార్డు తీసుకుని రావాలని, కౌంటింగ్ ఏజెంట్లతో ఎటువంటి సంబాషణలు పెట్టుకోవద్దని, ప్రశాంతంగా వ్యవహరించాలని అన్నారు. ప్రతి ఆసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్లో 14 కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖమ్మం ఆసెంబ్లీ సెగ్మెంట్‌లో మాత్రం 18 టేబుళ్ల ఏర్పాటు ఉంటుందని ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ ఆసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారని, ప్రతి ఆసెంబ్లీ సెగ్మెంట్‌కి 3 రిజర్వ్ బృందాలు, 3పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. కంట్రోల్ యూనిట్ లెక్కింపు ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్ పూర్తిగా చెక్ చేసుకోవాలని, కంట్రోల్ యూనిట్ యొక్క పింక్ సీల్, గ్రీన్ ఫిల్డ్ చెక్ చేసి కౌంటింగ్ ఏజెంట్లకు చూపించాలని, కంట్రోల్ యూనిట్‌లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు సరిచూసుకోవాలని, తేడా వస్తే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్‌ను సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని కలెక్టర్ అన్నారు. కంట్రోల్ యూనిట్‌లో క్లాక్ ఎర్రర్ వస్తే కొత్త బ్యాటరీ వేసి ఆన్ చేయాలని, అప్పటికి క్లాక్ ఎర్రర్ వస్తే సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని, కంట్రోల్ యూనిట్‌లో ఎటు వంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని అన్నారు. కంట్రోల్ యూనిట్‌లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు ట్యాలీ చేసుకొని రిజల్ట్ బటన్ ప్రెస్ చేయాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని,



టేబుల్ వద్ద కౌంటింగన పూర్తయిన తర్వాత, ఆ రౌండ్ వివరాలు సహాయ రిటర్నింగ్ అధికారి వెల్లడించిన తర్వాత మాత్రమే తదుపరి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ యూనిట్ల ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత వివి ప్యాట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని వివి ప్యాట్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈటిపిబిఎస్ విధానం ద్వారా సర్వీస్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారులు, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కౌంటింగన అధికారులకు, విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. శిక్షణ ఈవిఎం యంత్రాలతో మాక్ కౌంటింగ్ నిర్వహించి కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్‌సురభి, బి.సత్యప్రసాద్, జి.గణేష్, జెడ్పి సిఈవో వినోద్, డిఆర్డీవో సన్యాసయ్య, శిక్షణ నోడల్ అధికారి కె.శ్రీరామ్, సహాయ శిక్షణ నోడల్ అధికారి మదన్‌గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లంబాడా దంపతులకు హిందూ వివాహ నిబంధనలు

## సెక్షన్ 2 (2) కి మినహాయింపు

## జిల్లా కోర్టు నిర్ణయం సరికాదు

## విడాకుల కేసులో తెలంగాణా హైకోర్టు సంచలన తీర్పు

అశ్వారావుపేట-ప్రభాతవార్త

లంబాడా మీనా తెగలోని దంపతులు కూడా తత్తిమా వారివలె హిందూవివాహ చట్ట పరిధిలో విడాకులు తీసుకోవచ్చని తెలంగాణా హైకోర్టు తాజాగా సంచలన తీర్పు ఇవ్వడం విశేషం. కామారెడ్డి జిల్లా నుర్సులాబాద్ మండలం మైలారం తండాకు చెందిన యువతీ యువకులు 2019లో వివాహం చేసుకోగా.,అనేక మనస్పర్థల నేపథ్యంలో వీరు 2023లో పరస్పరాంగీకారంతో విడిపోయారు. వీరిద్దరూ పైన పేర్కొన్న తెగకు చెందినవారే. కాగా విడాకుల కోసం కామారెడ్డి జిల్లా జడ్జికోర్టులో వీరు(భర్త తరఫున) పిటిషన్ ఫైల్ చేశారు. ఐతే ఈ ప్రత్యేక తెగకు చెందిన దంపతులకు విడాకులు మంజూరు చేయాల్సిన సందర్భంలో హిందూ వివాహ చట్టంలో సెక్షన్ 2(2) అనే ఒక క్లాజ్ ఉన్నది. షెడ్యూల్డ్ తెగలవారికి ఈ చట్టంలోని సమస్త నిబంధనలు వర్తింపచేయాలంటే, మిగిలిన హిందూ కుటుంబాల మాదిరి కాకుండా, కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేయాల్సి ఉంటుంది. ఆ ప్రక్రియ పూర్తికాకుండా ఎస్‌టి జాతుల దంపతులకు ఈ వివాహ చట్టపు ప్రొవిజన్స్ వర్తించవు. ఇదే కారణంతో కామారెడ్డి జిల్లా న్యాయస్థానం వీరి పిటిషన్‌ని తిరస్కరించింది. డైవర్స్ గ్రాంట్ కాలేదు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై కోర్టు తాజా తీర్పు వెలువరించింది. నోటిఫై ప్రక్రియ పూర్తవడానికి చాలా సమయం పడుతుందని, దీంతో బహుభార్యత్వ సమస్యలు వచ్చి, ఆడపిల్లకి అన్యాయం జరుగుతుందని, ఇలా పలుకారణాలతో పిటిషనర్ బెంచ్‌ముందు తన వాదనలు వినిపించాడు. చివరికి హైకోర్టుకూడా దీనివైపే మొగ్గు చూపింది. హిందూవివాహ చట్టంలోని సెక్షన్ 2(2) నుంచి ఈ లంబాడా దంపతులకు మినహాయింపునిచ్చి, సెక్షన్ 13(బి) ద్వారా సంక్రమించిన హక్కులను అందించి, వీరికి విడాకులు మంజూరు చేయాలని, బంతిని తిరిగి కామారెడ్డి జిల్లాకోర్టుకే పంపడం గమనార్హం. ఈ తీర్పు ఆధారంగా ఈ జాతుల్లోని ఎవరికైనా ఇలాంటి న్యాయాన్ని పొందేందుకు సావకాశం ఏర్పడింది.

# జర్నలిస్టు తమ్మిశెట్టి వైద్యానికి రూ.10వేల ఆర్థిక సహాయం

## తక్షణమే స్పందించిన టీయుడబ్ల్యూయుజె( టీజేఎఫ్)

ఖమ్మం, మే 29, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు తమ్మి శెట్టి వెంకటేశ్వర్లు బ్రెయిన్ స్ట్రోక్ వ్యాదితో ఖమ్మంలోని శ్రీ కృష్ణ హాస్పిటల్‌లో అపస్మారక స్థితిలో అడ్మిట్ అయ్యారు. ఆయన ఆనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న టీయూడబ్ల్యూయుజె (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు, తమ్మిశెట్టి కుటుంబాన్ని పరామర్శించి ఆయన సతీమణి రమాదేవికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. అలాగే ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ టీయుడబ్ల్యూయుజె వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, జాయింట్ సెక్రటరీ మేకల కళ్యాణ్ చక్రవర్తి తమ్మిశెట్టి ఆరోగ్య పరిస్థితిపై వాకబ్ చేశారు. హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి వెంకటేశ్వర్లు ఆరోగ్యం మెరుగపడేలా చూసుకోవాలని వారు కోరారు.



# కన్నులపండుగగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవ మూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవ మూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు భక్తులు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# గ్రూప్1 ప్రిలిమ్స్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, మే29 - ప్రభాతవార్త:



గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ రోహిత్‌రాజ్, ఎగ్జామ్ రీజినల్ కోఆర్డినేటర్ జగన్‌మోహన్‌రాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షను జూన్9న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షకు జిల్లావ్యాప్తంగా 8875 మంది అభ్యర్థులకు 21పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షకు ఉదయం 9గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, 10 గంటల తరువాత ప్రధాన గేట్లను మూసివేయాలన్నారు. గందరగోళానికి తావులేకుండా ఒకే గేట్‌ను అభ్యర్థులను కేంద్రాల్లోకి పంపించాలన్నారు. అభ్యర్థులు క్షుణ్ణంగా తనిఖి చేసిన తరువాతే అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు, నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులకు బయోమెట్రిక్ వెరిఫికేషన్‌ను నిర్వహించాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షాకేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్‌షీట్లను పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో భద్రత నడుమ ఉంచాలన్నారు. పరీక్షా సమయానికి కేంద్రాలకు తరలించాలన్నారు. పరీక్షలకు సంబందించి కాపీయింగ్, పేపర్ లీకేజీలు లేకుండా పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. పరీక్షా సమయం ముగిసేవరకు రీజినల్ కోఆర్డీనేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ప్రాంతాలు, ప్రహారీల వద్ద నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో రవీంద్రనాథ్, డీఎస్పీ రహమాన్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ తిరుమలచారి, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, రూట్ అధికారులు, నిర్వహణాధికారులు తదితరులు పాల్గొన్నారు.